# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 | సంచిక : 168 | పేజీలు : 8 | వెల : రూ.2/- మంగళవారం 14 జులై 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


## బనకచర్లపై నోటీసులు ఇవ్వడం కుదరదు

### - తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీం స్పష్టీకరణ

### - పిటిషన్‌లో లోపాలు ఉన్నాయని వెల్లడి



న్యూఢిల్లీ,మన జనప్రగతి జూలై 13: పోలవరం, గోదావరి నీటి వినియోగం, బనకచర్ల అనుసంధానం అంశాలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ వేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఏపీ ప్రభుత్వానికి నోటీసులు ఇవ్వాలని, ఇంజక్షన్ ఉత్తర్వులు మిగతా2లో...




## గోదావరి డెల్టాకు శాశ్వత భద్రత

### - 2 ఏళ్లల్లో ఇరిగేషన్ రంగానికి రూ.24 వేలకోట్లు ఖర్చు

● ప్రకటించిన క్యాలెండర్ కు అనుగుణంగా ఇరిగేషన్ ప్రాజెక్టులు ● డబ్బులిచ్చి మరీ గొడ్డలి పార్టీ అరాచకాలు సృష్టిస్తోంది ● పవన్‌ను అవమానిస్తున్నారు... వాళ్ల కుటుంబ సభ్యులను కించపరుస్తున్నారు ● పిచ్చుకలంకలో రైతుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ● ధవళేశ్వరం బ్యారేజీకి రూ.153 కోట్లతో 117 కొత్త గేట్ల వపర్పాటు పనులు ప్రారంభించిన ముఖ్యమంత్రి

కొత్తపేట,మన జనప్రగతి జూలై 13: గోదావరి డెల్టాకు శాశ్వత రక్షణ కల్పించే చర్యలను కూటమి ప్రభుత్వం చేపట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. దీంట్లో భాగంగానే సర్ అర్థర్ కాటన్ బ్యారేజ్ కు కొత్త గేట్లను అమరుస్తున్నట్టు చెప్పారు. ధవళేశ్వరం బ్యారేజీకి రూ.152.95 కోట్ల వ్యయంతో 117 కొత్త గేట్లను అమర్చే పనులను సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ మేరకు ధవళేశ్వరం బ్యారేజ్ వద్ద శిలాఫలాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నెలకు కొత్తగేట్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని మిగతా2లో...

## పవన్ కళ్యాణ్‌కు సిఎం ఫడ్నవీస్ పరామర్శ



ముంబై,మన జనప్రగతి జూలై 13: తన భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. సందర్భంగా పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిని ఫడణవీస్ అడిగి తెలుసుకున్నారు. ఆయన మిగతా2లో...

## షాబాద్ నరహంతకుడు మృతి

పురుగుల మందు తాగి ఆత్మహత్య

సూసైడ్‌కు ముందు సెల్ఫీ వీడియో

కొత్తూరు మండలంలో ఘటన

వివరాలు వెల్లడించిన ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి



2లో

## రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలకు అదనంగా మరో 175 ఎంబీబీఎస్ సీట్లు

● పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలకు 100 సీట్లతో అనుమతి ● విజయవాడ ప్రభుత్వ సిద్దార్థకు అదనంగా 75 సీట్లు ● ఈ విద్యా సంవత్సరంలోనే 4 ప్రభుత్వ కళాశాలల్లో అదనంగా 325 సీట్లు ● కూటమి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ వైద్య కళాశాలలో అదనంగా 505 సీట్లు ● ప్రైవేట్‌లో వైద్య కళాశాలల్లో 550 సీట్లు ● కూటమి ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో అదనంగా 1055 సీట్లు ● నీట్ మెరిట్ విద్యార్థులకు భారీ ఊరట ● ఆనందం వ్యక్తం చేసిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్



అమరావతి, మన జనప్రగతి జూలై 13: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ వైద్య విద్య విస్తరణలో మరో కీలక ముందడుగు పడింది. జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) రాష్ట్రంలోని రెండు ప్రభుత్వ వైద్య కళాశాల(పిడుగురాళ్ల, విజయవాడ)ల్లో 175 ఎంబీబీఎస్ సీట్ల భర్తీకి ఆమోదం తెలిపింది. వీటితో కలిపి ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా లభించిన సీట్ల సంఖ్య 325కు చేరింది. పిడుగురాళ్ల వైద్య కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో 100 సీట్లతో ప్రవేశాలు జరిపేందుకు ఎన్ఎంసి అనుమతినిచ్చింది. అదే విధంగా విజయవాడ ప్రభుత్వ సిద్దార్ధ వైద్య కళాశాలకు అదనంగా 75 సీట్లను ఎన్ఎంసి మంజూరు చేసింది. మిగతా2లో...



## 2వ దశ డైరెక్ట్ రిక్రూట్మెంట్ జాబ్ కేలండర్ సన్నద్ధతపై సిఎస్ సమావేశం

అమరావతి,మన జనప్రగతి జూలై 13:రాష్ట్రంలో రెండవ దశ డైరెక్ట్ రిక్రూట్మెంట్ జాబ్ కేలండర్ తయారి సన్నద్ధతపై సోమవారం ఎపి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ అధ్యక్షతన కార్యదర్శులు,శాఖాధిపతులతో సమావేశం నిర్వహించారు.ఈసమావేశంలో ప్రధానంగా రెండవ దశ జాబ్ కేలండర్ కు సంబంధించి భర్తీ చేయాల్సిన పోస్టుల నోటిఫికేషన్, కంప్లీషన్ ఆఫ్ ఇ-హెచ్ఆర్ఎం,లోకల్ కేడర్ ఆర్గనైజేషన్ కు అనుగుణంగా నోటిఫికేషన్,నూతన లోకల్ కేడర్లలో పోస్టుల కేటాయింపు నోటిఫికేషన్,అన్ని కేడర్లలో ప్రాధాన్యత కేటగిరీలకు సంబంధించి సీనియారిటీ జాబితా ప్రిపరేషన్,ఎలాంట్మెంట్ ఆఫ్ పెర్సన్స్,ఓపెనింగ్ ఆఫ్ రోస్టర్స్, ఎపిపిఎస్సి ఇతర రిక్రూటింగ్ ఏజెన్సీలకు ఇండెంట్స్ పంపడం తదితర అంశాలపై సమీక్షించారు. ఈప్రక్రియను నిర్దిష్ట వ్యవధి ప్రకారం సకాలంలో పూర్తి చేయాలని కార్యదర్శులు,హెచ్ఓడిలను ఆదేశించారు.అంతేగాక బదిలీలు, పదోన్నతులకు సంబంధించిన అన్ని మిగతా2లో...

## సింగరేణిని భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్, కాంగ్రెస్


● గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారు ● అప్పుడు బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది ● సింగరేణి భరోసా యాత్రలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



భద్రాద్రి కొత్తగూడెం,మన జనప్రగతి జూలై 13:సింగరేణిలో ప్రస్తుత పరిస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో డబ్బులు తీసుకుని మైన్స్ కేటాయించారని ఆరోపించారు. సింగరేణిని అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ అక్రమంగా కేటాయించిన మైన్స్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసిందని.. బొగ్గు గనులను పారదర్శకంగా కేటాయించాలని మిగతా2లో...

## జాడలేని వర్షాలు... ముఖం చాటేసిన మబ్బులు

### - మళ్లీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు



2లో

## భోగాపురం ఎయిర్‌పోర్టుకు శుభవార్త

### - ఇమ్మిగ్రేషన్ పరిధిలోకి ఎయిర్‌పోర్టు



న్యూఢిల్లీ,మన జనప్రగతి జూలై 13:ఉత్తరాంధ్ర ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. 'ఇమ్మిగ్రేషన్ మిగతా2లో...

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక

14 - 07 - 2026

# గోదావరి డెల్టాకు శాశ్వత భద్రత

(మొదటి పేజీ తరువాయి)

సీఎం ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు గేట్లను అమర్చే పనులను పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి ప్రస్తుతం సముద్రంలోకి ఎంత నీరు వెళ్తోందని సీఎం చంద్రబాబు ఆరా తీశారు. ప్రస్తుతం 27 వేల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి వెళ్తోందని అధికారులు వివరించారు. అలాగే కాల్వలకు ఎన్ని క్యూసెక్కులు విడుదల చేశారని ముఖ్యమంత్రి అడిగారు. 14,700 క్యూసెక్కుల నీరు కాల్వలకు వదిలామని అధికారులు చెప్పారు. కాల్వ చివరి భూములకూ నీరు అందేలా నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యత తీసుకోవాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని పిచ్చుకలంకలో రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గోదావరి డెల్టాకు దేశానికే అన్నపూర్ణ అనే ఖ్యాతి రావడానికి సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ఆనకట్టే కారణమని, అనంతరం ఎన్టీఆర్ హయాంలో నిర్మించిన కొత్త బ్యారేజీతో మరో పంటకు సాగునీరు అందించే అవకాశం ఏర్పడిందని చంద్రబాబు గుర్తుచేశారు. 2.9 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం, 32.2 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునే సామర్థ్యంతో పాటు ఈస్ట్రన్, సెంట్రల్, వెస్ట్రన్ డెల్టాల్లో కలిపి 10.13 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా బ్యారేజీ ఉపయోగపడుతోందన్నారు. అయితే 50 ఏళ్లకు పైగా గేట్లు, మోటార్లు, విద్యుత్ వ్యవస్థలు పాతబడటంతో వాటి ఆధునీకరణ అత్యవసరమైందని ముఖ్యమంత్రి చెప్పారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రూ.32 కోట్లతో కొత్త గేట్లను అమర్చిందని, ఇప్పుడు మిగిలిన పాత గేట్ల స్థానంలో 117 కొత్త గేట్లను తొమ్మిది నెలల్లో అమర్చేలా చర్యలు ప్రారంభించామని సీఎం తెలిపారు. గత పాలకులు ఇరిగేషన్ ప్రాజెక్టులను కనీస నిర్వహణ కూడా చేపట్టలేదని విమర్శించారు. గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని... కనీసం గ్రీజ్ పెట్టేందుకు అవసరమైన నిధులను కూడా గత పాలకులు ఇవ్వలేదని ముఖ్యమంత్రి అన్నారు. తుంగభద్ర ప్రాజెక్టుకు మొత్తంగా కొత్త గేట్లను బిగించామని వివరించారు. తాము గత రెండేళ్లలోనే సాగునీటి రంగానికి రూ.24 వేల కోట్లు వెచ్చించామని ముఖ్యమంత్రి తెలిపారు.పోలవరం నిర్వాసితులను ఆనందంగా ఉంచుతాంఒకప్పుడు కోనసీమలో వరికి మద్దతు ధర లేక రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి నెలకొంటే, ఇప్పుడు రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు విక్రయించిన 24 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని సీఎం విమర్శించారు. 2014-19 మధ్య 72 శాతం పనులు పూర్తిచేయగా, ఆ తర్వాత ఐదేళ్లలో కేవలం 2 శాతం పనులు మాత్రమే జరిగాయని అన్నారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయ్యే దని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు వేగవంతమై ప్రస్తుతం 89 శాతం పురోగతి సాధించామని తెలిపారు. నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తామని, పునరావాసం, పరిహారం విషయంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. వారిని ఆనందంగా ఉంచుతామని... అనుకున్న సమయానికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రకటించిన క్యాలెండర్ కు అనుగుణంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు చేపడుతో ందని చెప్పారు. పోలవరం పూర్తయితే గోదావరి జిల్లాలకు నీటి సమస్య శాశ్వతంగా తీరుతుందని, పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టా, రాయలసీమకు తరలించి అక్కడి వ్యవసాయ రూపురేఖలనే మార్చామని ముఖ్యమంత్రి వివరించారు. మైక్రో ఇరిగేషన్ విస్తరించడంతో ఉద్యాన పంటలు అభివృద్ధి చెందాయని, పరిశ్రమలకు నీటి సరఫరా సాధ్యమై కియా వంటి భారీ పరిశ్రమలు రాయలసీమకు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.కూటమిపై గోదావరి జిల్లాల ప్రజల అభిమానం తరగనిదిగోదావరి ప్రజలు అభివృద్ధిని ఆదరించే స్వభావం కలవారని, గతంలోనూ టీడీపీకి అపూర్వ ఆదరణ ఇచ్చారని చంద్రబాబు గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో కూటమికి ఇచ్చిన భారీ విజయాన్ని రాష్ట్ర అభివృద్ధికి ఇచ్చిన ఆశీర్వాదంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారం, భగవంతుడి ఆశీస్సులతో ఆర్థిక సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పుష్కర ఘాట్ల అభివృద్ధితో పాటు రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో సుమారు రూ.1,200 కోట్లతో మౌలిక వసతులు కల్పించనున్నట్లు వెల్లడించారు. పిచ్చుకలంక, బొబ్బర్లంక ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని, కోనసీమకు రైల్వే లైన్ తీసుకొచ్చే ందుకు కృషి చేస్తామని చెప్పారు. కోవ్వూరులో కోకో సిటీ ఏర్పాటు చేయనున్నట్లు కూడా ప్రకటించారు. ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందిస్తున్నామని, మెట్ట ప్రాంతాల్లో పామాయిల్, కోకో సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని చెప్పారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో శాస్త్రీయ విధానాలు అనుసరించాలని సీఎం సూచించారు. అభివృద్ధి-సంక్షేమమే కూటమి లక్ష్యంరాష్ట్ర పునర్నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ నెలలోనే తల్లికి వందనం నిధులు జమ చేస్తామని, సామాజిక భద్రత పెన్షన్లు, రైతు సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నప్పటికీ ప్రజల మధ్యకే రావాలనే తపనతో ఉన్నారని, ముంబై వెళ్లి ఆయనను పరామర్శించి పూర్తిగా కోలుకున్న తర్వాతే ప్రజాసేవలో పాల్గొనాలని సూచించినట్లు చెప్పారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, రౌడీయిజంపై రాజీపడబోమని సీఎం హెచ్చరించారు.

# బనకచర్లపై నోటీసులు ఇవ్వడం కుదరదు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వాలని పిటిషన్‌లో కోరింది. తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనను సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రధాన పిటిషన్‌లో లోపాలు ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది. లోపాలు సరిదిద్దే వరకు విచారణ చేపట్టడం కుదరదని స్పష్టం చేసింది. 15 మంది ప్రతివాదులు ఉన్నారని తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. లోపాలు సరిదిద్దాక విచారణలో మిగతా అంశాలు పరిశీలిస్తామని కోర్టు పేర్కొంది. పిటిషన్‌పై విచారణ జరపకుండా నోటీసులివ్వలేమని తెలిపింది. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ వ్యవహారంలో ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయాలన్న తెలంగాణ ప్రభుత్వ విజ్ఞప్తిని సుప్రీంకోర్టు నిరాకరించింది. జస్టిస్ విక్రమ్ నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ సందర్భంగా, ఈ పిటిషన్ నిబంధనలకు విరుద్ధంగా లిస్ట్ అయ్యిందంటూ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఒరిజినల్ సూట్ విషయంలో నిబంధనల ప్రకారమే విచారణకు రావాలని స్పష్టం చేసింది.రిజిస్ట్రీ రూల్స్ ప్రకారం ఇటువంటి ఒరిజినల్ సూట్ పిటిషన్‌ను ముందుగా చాంబర్ జడ్జి ముందు దాఖలు చేయాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆ ప్రక్రియ పూర్తికాకముందే ప్రతివాదులకు నోటీసులు ఇవ్వకుండా నేరుగా బెంచ్ ముందుకు విచారణకు రావడాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది. అయితే, అప్పటి వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం చేసిన వాదననూ సుప్రీంకోర్టు పట్టించుకోలేదు.

# పవన్ కళ్యాణ్‌కు సిఎం ఫడ్నవీస్ పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యులు అందిస్తున్న చికిత్స, ఆరోగ్య పరిస్థితిపై కూడా వివరాలు ఆరా తీశారు. తన ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ ఆస్పత్రికి వచ్చి పరామర్శించినందుకు దేవేంద్ర ఫడణవీస్‌కు పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ భేటీ సంద ర్భంగా ఇద్దరు నాయకులు కాసేపు ఆత్మీయంగా పలుకరించుకున్నట్లు తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటు న్నారని ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. పవన్ కళ్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తవడంతో అభిమానులు, జనసేన కార్యకర్తలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# 2వ దశ డైరెక్ట్ రిక్రూట్మెంట్ జాబ్ కేలండర్ సన్నద్ధతపై సిఎస్ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

అంశాల్లో ఉద్యోగులతో పూర్తి స్నేహపూర్వకంగా,మర్యాదపూర్వకంగా వ్యవహరించి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు.పెండింగ్లో ఉన్న వివిధ క్రమశిక్షణా చర్యలకు సంబంధించిన కేసుల పరిష్కారనికి ఇదే సరైన సమయమని కావున 6నెలల వ్యవధిలోపు పరిష్కరించాల్సిన కేసులన్నిటినీ వేగవంతంగా పరిష్కరించాలని సిఎస్ సాయి ప్రసాద్ ఆదేశించారు.అంతకు ముందు సర్వీసెస్ మరియు హెచ్ఆర్ఎం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ మాట్లాడుతూ రెండవ దశ జాబ్ కేలండర్ కు సంబంధించి భర్తీ చేయాల్సిన పోస్టుల నోటిఫికేషన్,కంప్లీషన్ ఆఫ్ ఇ-హెచ్ఆర్ఎం,లోకల్ కేడర్ ఆర్గనైజేషన్ కు అనుగుణంగా నోటిఫికేషన్,నూతన లోకల్ కేడర్లలో పోస్టుల కేటాయింపు నోటిఫికేషన్ తదితర అంశాలకు సంబంధించిన టైమ్లైన్ ను వివరించారు.ఆనిర్దేశిత టైమ్ లైన్ ప్రకారం ఉద్యోగుల కేటాయింపు తదితర చర్యలు పూర్తి చేయాలని ఇందుకు సంబంధించిన జిఓలను వెంటనే జారీ చేయడం జరుగు తుందని చెప్పారు.ఈసమావేశంలో స్పెషల్ సిఎస్ లు బి.రాజ శేఖర్, కృష్ణ బాబు, జి.జయలక్ష్మి, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, వివిధ శాఖాధిపతులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిని భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్, కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేసిందని తెలిపారు. సింగరేణిలో కార్మికుల కష్టాన్ని దోచుకుంటున్నారని మండిపడ్డారు. సింగరేణికి నైనీ కోల్ బ్లాక్ కేటాయించిన ప్రధాని నరేంద్ర మోదీకి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సింగరేణి భరోసా యాత్ర కార్యక్రమానికి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పటివరకు వేలం ద్వారానే బొగ్గు గనులు కేటాయిస్తూ వచ్చామని అన్నారు. మోదీ ప్రభుత్వం వేలం లేకుండా ఇచ్చిన ఏకైక బ్లాక్.. తాడిచర్ల-2 అని తెలిపారు. సింగరేణికి అండగా ఉండాలనే ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. సింగరేణిలో బొగ్గు మాయమైందని కేటీఆర్, హరీశ్ లేఖలు రాసినట్లు చెప్పారు. 'సింగరేణి అంశంలో కేంద్రం తలదూర్చదని మీకు తెలియదా? మెస్సీతో ఫుట్‌బాల్ ఆడేందుకు సింగరేణి డబ్బు ఖర్చు చేస్తారా? సింగరేణిని అడ్డు పెట్టుకుని రాజకీయాలు చేశారు' అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదేళ్ల పాటు సింగరేణిని కేసీఆర్ ఓటు బ్యాంకుగా చూశారని వ్యాఖ్యానించారు. సింగరేణికి చేసిన మేలు ఏమిటో కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌పై మాత్రం కేసీఆర్ మాట్లాడలేదన్నారు. సింగరేణిలో ఏం జరిగినా కేంద్రాన్ని సంప్రదించడం లేదన్నారు. సింగరేణిపై కేంద్రం పెత్తనం ఉండదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రస్తావిస్తూ, గత ప్రభుత్వాల విధానాలపై మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రభుత్వ కాలంలో దేశంలో అతిపెద్ద బొగ్గు కుంభకోణం జరిగిందని కిషన్‌రెడ్డి ఆరోపించారు. ఆ సమయంలో జరిగిన బొగ్గు గనుల కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని, అనంతరం బొగ్గు బ్లాకుల కేటాయింపులు పారదర్శకంగా జరగాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిందని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వేలం ప్రక్రియ లేకుండానే సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు బ్లాక్ను కేటాయించిందని తెలిపారు. ఈ బ్లాక్‌లో గ్రేడ్-8 నాణ్యమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని, మరో 40 నుంచి 50 సంవత్సరాల వరకు సింగరేణి అవసరాలను తీర్చగల సామర్థ్యం ఉందని చెప్పారు. సింగరేణి సమస్యలను తాను పలుమార్లు ప్రధాని దృష్టికి తీసుకెళ్లానని, సంస్థకు మరిన్ని బొగ్గు బ్లాకులు అవసరమని కేంద్ర ప్రభుత్వానికి వివరించానని కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రస్తుతం సింగరేణి ఎదుర్కొంటున్న పరిస్థితులకు బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని ఆరోపించారు.

# భోగాపురం ఎయిర్‌పోర్టుకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

అండ్ ఫారినర్స్ యాక్ట్-2025' పరిధిలోకి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుని తీసుకొచ్చింది. ఈ మేరకు కేంద్ర హోంశాఖ అధికారిక గెజెట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో భోగాపురం నుంచి నేరుగా అంతర్జాతీయ విమానాల రాకపోకలకు చట్టపరమైన మార్గం సుగమమైంది. కేంద్ర హోంశాఖ ఉత్తర్వుల ప్రకారం కేటగిరీ-1 విమానాశ్రయాల జాబితాలో భోగాపురం 39వ స్థానాన్ని దక్కించుకుంది. ఈ గుర్తింపుతో విమానాశ్రయంలో ఇమ్మిగ్రేషన్, విదేశీయుల ప్రవేశ, నిష్క్రమణకు సంబంధించిన అన్ని ప్రక్రియలను అధికారికంగా నిర్వహించే అవకాశం కలిగింది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత విదేశాలకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభించేందుకు ఈ నిర్ణయం కీలకంగా మారనుంది.

ముఖ్యంగా విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల ప్రజలకు అంతర్జాతీయ ప్రయాణాలు మరింత సులభం కానున్నాయి. అలాగే పర్యాటకం, ఐటీ, పారిశ్రామిక రంగాలతో పాటు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం లోనూ ఈ నిర్ణయం కీలక పాత్ర పోషించనుందని అధికారులు భావిస్తున్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ప్రధాన కేంద్రంగా మారనుంది.

ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయం ఆ ప్రాంత అభివృద్ధికి మరో మైలురాయిగా నిలవనుంది. విమానాశ్రయం ప్రారంభమైన తర్వాత అంతర్జాతీయ కనెక్టివిటీ పెరగడంతో పాటు వాణిజ్య, ఉపాధి అవకాశాలూ గణనీయంగా విస్తరించే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాగా, తాజా ఉత్తర్వులు హోంశాఖ అదనపు కార్యదర్శి నితేశ్ కుమార్ వ్యాస్ పేరిట జారీ అయ్యాయి.

# షాబాద్ నరహంతకుడు మృతి

**కొత్తూరు, మన జనప్రగతి జూలై 13:**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలో అతి కిరాతకంగా ఆరుగురిని హత్య చేసిన హంతక ఉన్మాది రాజ్ కుమార్ కథ విషాదంగా ముగిసింది. కొత్తూరు మండలం పెంజర్ల గ్రామ పరిధిలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్యకు ముందు సెల్ఫీ వీడియో సైతం తీసుకున్నాడు. కొత్తూరు మండలంలోని పెన్జర్ల రెవెన్యూ పరిధిలోని ఓ వెంచర్ సమీపంలోని వ్యవసాయ పొలంలో మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు సిబ్బంది రాజ్‌కుమార్ మృతదేహాన్ని గుర్తించేందుకు మృతిని సోదరుడు, పెంజర్ల గ్రామంలో నివాసముండే మేనమామలను పిలిపించారు. వారు రాజ్ కుమార్ (29) మృతదేహాన్ని గుర్తించారు. మృతుని పక్కన పురుగుల మందు డబ్బా పడి ఉంది. ఘటనా స్థలాన్ని ఫ్యూచర్ సిటీ కమిషనర్ తరుణ్ జోషి పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నిందితుడు రాజ్‌కుమార్.. షాబాద్‌లో ఓ బాలికను ప్రేమ పేరుతో వేధిస్తూ ఉండేవాడు. దాంతో మే నెలలో ఇతనిపై బాలిక బంధువులు ఫిర్యాదు చేయడంతో షాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో కింద కేసు నమోదు చేశారు. పోక్సో కేసు పెట్టారన్న కోపం పెంచుకున్న నిందితుడు.. శుక్రవారంఅర్ధరాత్రి బాలిక ఇంటికి వెళ్లి.. ఆమె తల్లి, అమ్మమ్మను కత్తితో పొడిచి హత్య చేశాడు. అనంతరం బాలికను తీసుకొని దైవాలగూడానికి చేరుకొని, అతని సొంత ఇంట్లో భార్య, ఇద్దరు కుమారులను కూడా కత్తితో పొడిచి చంపాడు. తిరిగి అక్కడ నుండి బాలికను తీసుకొని సుమారు 200 మీటర్ల దూరంలో బాలికను కూడా హత్య చేసి పరారయ్యాడు. అనంతరం అతని తండ్రికి ఫోన్ చేసి.. 'నేను ఆరుగురిని హత్య చేశాను.. నేను కూడా ఆత్మహత్య చేసుకుంటున్న' అని చెప్పాడు. అయితే ఆరుగురి హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. పోలీసులు 12 బృందాలుగా ఏర్పడి నిందితుని కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం కొత్తూరు మండలం పెంచర్ల రెవెన్యూ పరిధిలోని ఓ వెంచర్‌లో మృతదేహం కనిపించింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి చూడగా.. ఆ మృతదేహం రాజ్ కుమార్‌దిగా గుర్తించారు. మృతదేహాన్ని చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నిందితునికి ఆన్‌లైన్ బెట్టింగ్ కూడా అలవాటు ఉంది. ఆన్‌లైన్ బెట్టింగ్ పెట్టి సుమారు రూ.2కోట్లు అప్పు చేశాడు. దాంతోపాటు అతడు 16 సిమ్ కార్డులను తీసుకొని నెంబర్లు మారుస్తూ వాడుతున్నాడు. **వాడిని అంత ప్రశాంతంగా చనిపోనియాల్సింది కాదు..: మృతుని సోదరుడు భాస్కర్** అభం శుభం తెలియని పసిపిల్లలతోపాటు మరో ముగ్గురి ప్రాణాలు తీసిన రాజ్‌కుమార్ అంత ప్రశాంతంగా చనిపోవాల్సింది కాదని, వాడిని ఎన్‌కౌంటర్ చేసి చంపాల్సిందని మృతుని సోదరుడు భాస్కర్ అన్నారు. వాడి వల్ల ఎన్నో కుటుంబాలు నాశనం అయ్యాయని ఏడుస్తూ పోలీసుల ముందు మొరపెట్టుకున్నాడు.

# రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలకు అదనంగా మరో 175 ఎంబిబిఎస్ సీట్లు


(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసి) లెటర్ ఆఫ్ పర్మిషన్లను సోమవారం జారీ చేసింది. ఇప్పటికే కడప ప్రభుత్వ వైద్య కళాశాలకు 75, నెల్లూరు ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలకు 25 సీట్ల పెంపునకు ఎన్ఎంసి ఆమోదం తెలిపింది. పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో 50 అదనపు ప్రవేశాలు జరుగనున్నాయి. దీంతో ఈ ఒక్క విద్యా సంవత్సరంలోనే రాష్ట్రానికి ప్రభుత్వ వైద్య కళాశాల ల ద్వారా 325 అదనపు ఎంబీబీఎస్ సీట్లు లభించినట్లైంది. 2024-25 నుండి ఇప్పటి వరకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 505 సీట్లు అదనంగా లభించాయి. ఎంబీబీయస్ సీట్లు భారీగా పెరగడంతో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్న నీట్ మెరిట్ విద్యార్థులకు ఊరటనిస్తోంది. మంత్రి శ్రీ సత్యకుమార్ నిరంతర కృషి ఈ ఫలితాల వెనుక రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ చేసిన నిరంతర కృషి కీలకంగా నిలిచింది. ఎన్ఎంసి అనుమతులు పెండింగ్‌లో ఉన్న ప్రతి కళాశాల పురోగతిని స్వయంగా సమీక్షిస్తూ, ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య శాఖ, ఎన్ఎంసి ఉన్నతాధికారులతో పలుమార్లు సంప్రదించి రాష్ట్ర ప్రతిపాదనలకు ఆమోదం వచ్చేలా మంత్రి సమన్వయం చేశారు. అధికారులు గుర్తించిన లోపాలను వెంటనే సరిచేసేలా ప్రత్యేక దృష్టి సారించడంతో వరుసగా ఫలితాలు వస్తున్నాయి.

అత్యంత కీలకమైన పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాల విషయంలో సాంకేతిక అంశాలు అడ్డంకిగా మారిన సమయంలో మంత్రి స్వయంగా వ్యవహారాన్ని పర్యవేక్షించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, అధ్యాపకులు, పరికరాల కల్పనను వేగవంతం చేయడంతో ఎన్ఎంసి 100 ఎంబీబీఎస్ సీట్లతో అనుమతి మంజూరు చేసింది. దీంతో ఈ విద్యా సంవత్సరంలోనే అక్కడ తొలి బ్యాచ్ విద్యార్థులు అడుగుపెట్టనున్నారు.కూటమి ప్రభుత్వ హయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అదనంగా భారీ స్థాయిలో 505 ఎంబిబియస్ ప్రవేశాలకు అవకాశం లభించడంపై మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# జాడలేని వర్షాలు... ముఖం చాటేసిన మబ్బులు

## - మళ్లీ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు




**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 13:**తెలంగాణలో జులై నెలలోనూ ఎండలు తీవ్రత మళ్లీ మెల్లగా పెరుగుతోంది. వర్షాలు ముఖం చాటేయంతో ఎండలు కొనసాగుతున్నాయి. సాధారణంగా ఈ కాలంలో వర్షాలు కురవాల్సి ఉండగా, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు మళ్లీ పెరిగాయి. జులై రెండో వారంలోనూ సాధారణం కంటే సుమారు 3.5 డిగ్రీల సెల్సియస్ అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాతావరణ పరిస్థితుల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పగటి వేళల్లో ఎండ తీవ్రత పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లే వారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, వచ్చే రెండు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వృద్ధులు, చిన్నారులు, అనారోగ్య సమస్యలున్న వారు అవసరమైతే తప్ప మధ్యాహ్నం సమయంలో బయటకు వెళ్లకుండా ఉండటం మంచిదని సూచిస్తున్నారు. అలాగే తగినంత నీరు తాగడం, తేలికపాటి దుస్తులు ధరించడం, ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

మనజనప్రగతి
14 - 07 - 2026

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**● ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 112 ఫిర్యాదులు: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 13:-**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు.కర్నూల్ కొత్తపేటలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 112 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్, ఇస్మాయిల్ , మస్తాన్ వలి తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూమి ఆక్రమించానన్న ఆరోపణలు నిరాధారం:రాజశేఖర్ గౌడ్

**● కోర్టు తీర్పులు,రెవెన్యూ రికార్డులు మా హక్కును నిర్ధారిస్తున్నాయి**

**● వాస్తవాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం బాధాకరం**



**దేవనకొండ మన జనప్రగతి జూలై 13:-** దేవనకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్‌పై వచ్చిన ఆరోపణలకు సంబంధించి టీడీపీ నాయకులు సోమవారం మీడియా సమావేశం నిర్వహించి వివరణ ఇచ్చారు.రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తనపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా తాము సంబంధిత భూమిని సాగు చేసుకుంటున్నామని, 2022లో ఇంజంక్షన్ ఉత్తర్వులు, 2023లో కోర్టు డిక్రీ తమకు అనుకూలంగా వచ్చాయని చెప్పారు. 1-బి, అడంగల్, పాత హక్కుల రికార్డుల్లో తన తండ్రి ఈడిగ కిష్టన్న గౌడ్ పేరే నమోదై ఉందని, అనంతరం వారసత్వంగా తనకు సంక్రమించిందని వివరించారు.దళితుల భూమిని ఆక్రమించానని ప్రచారం చేయడం అవాస్తవమని ఖండించిన ఆయన, ఎవరిపైనా ఆరోపణలు చేసే ముందు పూర్తి వివరాలు తెలుసుకుని మాట్లాడాలని సూచించారు.మాజీ జెడ్పీటీసీ ఉచిరప్ప, మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ మాట్లాడుతూ రాజశేఖర్ గౌడ్‌పై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి పేరును ఈ వ్యవహారంలో లాగడం కూడా తగదన్నారు. తాము ఆ భూమిని దాదాపు 15 సంవత్సరాలుగా అనుభవిస్తున్నామని, వాస్తవాలకు విరుద్ధంగా రాజకీయ ఆరోపణలు చేయడం సబబు కాదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విజయభాస్కర్ గౌడ్, మల్లేపల్లి రంగుడు, ఉచిరప్ప, గొల్ల సూరన్న, మల్లికార్జున గౌడ్, మల్లయ్య, గిడ్డయ్య గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, నాగరాజు గౌడ్, రాజుగోపాల్ గౌడ్, శాంతకుమార్, విజయ్‌కుమార్, వెంకటరాముడు, వెంకటేష్, నాగేంద్ర గౌడ్, సంజప్ప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థులకు ఘన ఓరియెంటేషన్

**● ముఖ్య అతిథిగా డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్ ● క్రమశిక్షణ, లక్ష్యసాధనతోనే ఉన్నత భవిష్యత్తు ● ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో విస్తృత ఉద్యోగ అవకాశాలు**








**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జూలై 13:-**అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్)లో సోమవారం మొదటి సంవత్సరం పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీ ఎం.ఆర్. కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా..ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ కె.రమేష్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.డీఎస్పీ కృష్ణమోహన్ మాట్లాడుతూ విద్యార్థి దశలో క్రమశిక్షణ, సమయపాలన, అంకితభావం అలవర్చుకుంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చన్నారు. ర్యాగింగ్, మత్తు పదార్థాల వినియోగం, ఈవ్‌టీజింగ్ వంటి చట్టవిరుద్ధ చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు.రూరల్ సీఐ చలపతి విద్యనే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని కష్టపడి చదవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.మోటివేషనల్ స్పీకర్ కె. రమేష్ మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాలతో పట్టుదలగా కృషి చేస్తే విజయం సాధ్యమవుతుందని, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ సిద్ధాంతంతో పాటు ప్రయోగాత్మక నైపుణ్యాలు,కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని తెలిపారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలతో పాటు ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని వివరించారు.వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటరమణ సోషల్ మీడియా వినియోగాన్ని తగ్గించి లక్ష్యసాధనపై దృష్టి పెట్టాలని సూచించారు. పాలిటెక్నిక్ ఇన్‌చార్జ్ వి. ప్రతాప్‌రావు బస్సు సౌకర్యం,డిజిటల్ లైబ్రరీ,హాస్టల్ వసతులు, ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ జహీర్,లా అండ్ ఆర్డర్ ఎస్ఐ పి.వి.సుధాకర్ రెడ్డి,శక్తి,ఈగల్ టీం సిబ్బంది,వివిధ విభాగాధిపతులు,అధ్యాపకులుతల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను నిష్పక్షపాతంగా, నాణ్యతతో పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి

**వలస వెళ్లిన, డబుల్, మరణించిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశం**

**జూలై 14లోగా ప్రక్రియ పూర్తి చేసి,జూలై 21న తుది ఓటరు జాబితా ప్రచురణ**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 13:-**కర్నూలు నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకతతో, నిష్పక్షపాతంగా, నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి అధికారులను ఆదేశించారు.సోమవారం కర్నూలు పట్టణంలోని సిల్వర్ జూబ్లీ కళాశాల, వివేకానంద బాల విద్యామందిర్ హైస్కూల్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఎన్యుమరేషన్ ఫారాలు, ఏఎస్‌డీ జాబితాలు, అన్‌కలెక్టబుల్ ఓట్ల వివరాలను పరిశీలించారు. వలస వెళ్లిన, డబుల్, మరణించిన ఓటర్ల వివరాలను ఆధారాలతో నమోదు చేసి, అర్హుల జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ప్రతి పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఏఎస్‌డీ జాబితాలను బీఎల్‌ఏల ధృవీకరణతో యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, జూలై 14లోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా, అనర్హుల పేర్లు నమోదు కాకుండా పూర్తి పారదర్శకతతో పనిచేయాలని స్పష్టం చేశారు.అనంతరం మీడియాతో మాట్లాడిన కలెక్టర్, జిల్లాలోని బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు.ఇప్పటివరకు 96 శాతానికి పైగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తైందని, జూలై 21న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వెల్లడించారు. వలస వెళ్లిన ఓటర్లను ఫోన్, వాట్సాప్ ద్వారా సంప్రదిస్తూ వివరాలు సేకరిస్తున్నామని, ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు, ఫిర్యాదులను కూడా వేగంగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సీపీఐ సీనియర్ నాయకుడు ఈడిగ రంగస్వామికి ఘన నివాళి

**35 ఏళ్ల పాటు పార్టీ సేవలో క్రియాశీల పాత్ర**

**పేదల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం**

**ఎర్రజెండా కప్పి పార్టీ నేతలు,కార్యకర్తల నివాళులు**



**దేవనకొండ మన జనప్రగతి జూలై 13:-**దేవనకొండ మండలం నల్లచెలిమల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు, మాజీ సీపీఐ శాఖ కార్యదర్శి, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ ఈడిగ రంగస్వామి సోమవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మృతి సీపీఐ పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. నబి రసూల్, జిల్లా కార్యవర్గ సభ్యుడు కే. మద్దిలేటి శెట్టి సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రంగస్వామి గత 35 సంవత్సరాలుగా సీపీఐ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పేదలు, బడుగు బలహీన వర్గాలు, రైతులు, వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం అనేక ప్రజా ఉద్యమాల్లో ముందుండి పోరాడారని కొనియాడారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్యం మెరుగుపడక సోమవారం తుదిశ్వాస విడిచారని తెలిపారు.రంగస్వామి జీవితాంతం కుల, మతాలకు అతీతంగా ప్రజా సేవకు అంకితభావంతో పనిచేశారని, పార్టీ ఆదేశాలను శిరసావహించి గ్రామంలో పార్టీని బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందేలా నిరంతరం కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అనంతరం నల్లచెలిమల గ్రామంలో రంగస్వామి భౌతికకాయానికి పూలమాలలు అర్పించి, ఎర్రజెండా కప్పి పార్టీ నాయకులు, కార్యకర్తలు రెండు నిమిషాల మౌనం పాటించి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మండల, గ్రామ స్థాయి సీపీఐ నాయకులు చాకలి నరసింహులు, చాకలి బజారి, దుబ్బన్న, బరిగల కిష్టన్న, గొల్ల నాగరాజు, బోయ పెద్ద రంగన్న, భూపేష్, రాజు, ఉచిరప్ప, ఎరుకల సుంకన్న, గుడిమిరాల్ల తిమ్మప్ప, మహేశ్వరప్పతో పాటు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుంగభద్ర నుంచి జూలై 16న 1.5 టీఎంసీల నీటి విడుదల

**త్రాగునీటి అవసరాలకే తొలి ప్రాధాన్యత..నీటి చౌర్యాన్ని అడ్డుకోవాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**






**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 13:-**తుంగభద్ర ప్రాజెక్టు నుంచి జూలై 16న 1.5 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.ఈ నీరు 123 కిలోమీటర్లు ప్రయాణించి జిల్లాకు చేరేందుకు సుమారు ఐదు రోజులు పడుతుందని వెల్లడించారు.సోమవారం కలెక్టరేట్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో కలెక్టర్ నీటి సరఫరా, పంట బీమా అంశాలపై సమీక్షించారు. తుంగభద్ర నీటితో ఎస్ఎస్ ట్యాంకులను నింపేందుకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రజల తాగునీటి అవసరాలే మొదటి లక్ష్యమని స్పష్టం చేశారు.ట్యాంకుల నుంచి అక్రమంగా నీటిని తరలించకుండా రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసి నీటి చౌర్యాన్ని అరికట్టాలని ఆదేశించారు. ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నందున పంటలకు నీటి సరఫరా కష్టంగా ఉందన్నారు.అనావృష్టి పరిస్థితుల్లో రైతులకు పంట బీమా ఆర్థిక రక్షణ కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు.పత్తి, వేరుశనగ పంటలకు బీమా ప్రీమియం చెల్లింపునకు జూలై 15 చివరి తేదీ అని పేర్కొన్నారు. రైతులు స్వచ్ఛందంగా పంట బీమా ప్రీమియంలు చెల్లించేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.ఆస్పరి, కృష్ణగిరి, ఆలూరు ప్రాంతాల్లో నాన్‌లోనీ రైతులు ఎక్కువగా ఉన్నందున ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, వీఆర్‌ఓలు, రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, బ్యాంకర్లు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఎల్‌డీఎం పి. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో పారిశ్రామిక ప్రగతి పరుగులు

**15న దాల్మియా సిమెంట్ రెండో ప్లాంట్‌కు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన**

**టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి వెల్లడి**




**కడప మన జనప్రగతి జూలై 13:-**కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి తెలిపారు. మంత్రి నారా లోకేష్ రెండు రోజుల జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో సోమవారం కడపలోని టీడీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.ఈ నెల 15న మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా దాల్మియా సిమెంట్ కర్మాగారం రెండో ప్లాంట్‌కు శంకుస్థాపన జరగనుందని తెలిపారు. రూ.3,100 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ ప్రాజెక్టు ద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లా అభివృద్ధి కుంటుపడిందని భూపేష్ రెడ్డి విమర్శించారు.బ్రాహ్మణి స్టీల్ స్థానంలో ఉక్కు కర్మాగారం పేరుతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు చేపట్టిందని తెలిపారు.జేఎస్‌డబ్ల్యూ ఉక్కు కర్మాగార పనులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించడం,కొప్పర్తి పారిశ్రామిక వాడను అభివృద్ధి చేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. కొప్పర్తిలో షిర్డీ సాయి కంపెనీకి సుమారు 450 ఎకరాలు కేటాయించి పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.మంత్రి నారా లోకేష్ పర్యటన వివరాలను వెల్లడిస్తూ..ఈ నెల 14న సాయంత్రం కడప విమానాశ్రయానికి చేరుకుని మైలవరం మండలం కర్మలవారిపల్లెలో బస చేస్తారని తెలిపారు. 15న ఉదయం దాల్మియా ప్లాంట్‌కు శంకుస్థాపన అనంతరం ప్రొద్దుటూరులో టీడీపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో పాల్గొని సాయంత్రం అమరావతికి బయలుదేరుతారని వివరించారు.ఈ సమావేశంలోముని శేఖర్ రెడ్డి,జబివుల్లా,డా.నజిముద్దీన్,అక్బర్,జనార్దన్,మన్సూర్ అలీఖాన్ తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## భక్త జనంతో పోటెత్తిన శివాలయాలు



**కాకినాడ మన జనప్రగతి జూలై 13:**–ఆరుద్ర నక్షత్రం సోమవారం మాస శివరాత్రి పర్వదినం కావడంతో నగరంలోని శివాలయాలు అన్ని భక్తజనంతో పోటెత్తాయి, ఇటువంటి పర్వదినం రోజున ఆ మహా శివునికి అభిషేకం చేస్తే మంచిదని బ్రాహ్మలు చెప్పడంతో శివాలయాలకు పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ గాంధీనగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో ఈవో బాదం శ్రీనివాస చంద్రమూర్తి మాట్లాడుతూ ఈరోజు మాస శివరాత్రి ఆరుద్ర నక్షత్రం కలిసి రావడంతో జనం తెల్లవారుజాము నుంచే పెద్ద ఎత్తున తరలివచ్చారని వచ్చిన భక్తులకు ఏ విధమైన ఆ సౌకర్యం కలగకుండా క్యూలైన్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## సోషల్ మీడియా దుర్వినియోగంపై కఠిన చర్యలు


**- రెచ్చగొట్టే పోస్టులు,అసభ్యకర సందేశాలు పెడితే కేసులు నమోదు:ఎస్పై హారిక**



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 13:**–వాట్సాప్, ఇతర సోషల్ మీడియా గ్రూపుల్లో రెచ్చగొట్టే పోస్టులు,అసభ్యకర సందే శాలు,విద్వేషపూరిత వ్యాఖ్య లు పోస్ట్ చేసే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుం టామని సిద్ధవటం మండల ఎస్సై హారిక హెచ్చరించారు. సోమవారం సిద్ధవటం పోలీస్ స్టేషన్‌లో ఆమె మాట్లాడుతూ, ఇటీవల కొందరు సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తూ రెచ్చగొట్టే సందేశాలు, అభ్యంతరకర పోస్టులు పెడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ఇటువంటి చర్యలు చట్టరీత్యా నేరమని, వాట్సాప్ గ్రూపులు సహా సోషల్ మీడియా కార్యకలాపాలపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక నిఘా ఉంచామని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు చేసే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## ఈ - పంట నమోదు తప్పనిసరి

- పంటల బీమా ప్రీమియం చెల్లించాలి
- వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి



**వేంపల్లె మన జనప్రగతి జూలై 13:**–రైతులు సాగుచేస్తున్న తమ పంటలకు ఈ - పంట నమోదు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వేంపల్లె మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి వెల్లడించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్, రబీ సీజన్ లకు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, వాతావరణ ఆధారిత పంటల బీమా ప్రీమియం చెల్లించాలని రైతులకు సూచించారు. పంట రుణాలు పొందని రైతులు నేరుగా సమీప కామన్ సర్వీస్ సెంటర్ లో ప్రీమియం చెల్లించి, తమ పంటలను నమోదు చేసుకోవాలన్నారు. అలాగే పంట రుణ గ్రహిత రైతులు బ్యాంక్ ద్వారా మాత్రమే ప్రీమియం చెల్లించాలన్నారు. అతివృష్టి, అనావృష్టి, తూఫాన్ లు సంభవించినప్పుడు నష్టపరిహారం కింద ఈ బీమా పథకాల వల్ల రైతులకు మేలు చేకూరుతుందన్నారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద 12 రకాల పంటలకు బీమా వర్తిస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్ లో పిఎం ఫసల్ బీమా కింద ఎంపికైన పంటల్లో ప్రీమియం చెల్లింపునకు వరికి ఆగష్టు 15, ఇతర పంటలకు జులై 31 వరకు గడువు ఉందన్నారు. రబీ సీజన్ లో వరికి డిసెంబర్ 31, ఇతర పంటలకు డిసెంబర్ 15 వరకు గడువు ఉందన్నారు. వాతావరణ ఆధారిత పంటలైన పత్తి, చీని, అరటి, వేరుశెనగ తదితర పంటలకు సంబంధించి ఖరీఫ్ సీజన్ కు బీమా ప్రీమియం చెల్లించేందుకు జులై 15 వరకు, రబీ సీజన్ కు డిసెంబర్ 15 వరకు ప్రీమియం చెల్లింపునకు అవకాశం ఉందని, రైతులు ఈ విషయాన్ని గమనించి బీమా ప్రీమియాన్ని చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో విశేష పూజలు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 13:**– శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో జ్యేష్ఠ మాస ఆరుద్ర నక్షత్రం, సోమవారం ఒకే రోజు కలిసి వచ్చిన శుభ సందర్భంగా సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రాతఃకాలంలో స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అమ్మవారికి సహస్రనామ కుంకుమార్చనలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు విశేష గోపూజతో పాటు గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉపదేవత, మృత్యుంజయ మహాహోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయం లోపల స్వామిఅమ్మవార్ల మేరవణి ఉత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. వేలాది మంది భక్తులు ఆలయానికి తరలివచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వాహణాధికారి (ఈ.ఓ.) కే.వి. రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో అర్చక స్వాముల బృందం శాస్త్రోక్తంగా విజయవంతంగా నిర్వహించింది.

## చిల్లర నాయకులు కాదు పార్టీ అధినేతలు జడ శ్రావణ్ కుమార్ పై విమర్శలు చేయాలి

- ఎంపీ ఉదయ శ్రీనివాస్ పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు
- ఎన్టీఆర్ సమయంలో ఆగస్టు విప్లవం,ఇప్పుడు జూలై విప్లవం వస్తుందేమో..?: న్యాయవాది జగ్గారపు



**కాకినాడ మన జనప్రగతి జూలై 13:**–కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడే బూతుభాష మార్చుకోవాలని, సమాజంలో ఉండే ప్రజాప్రతినిధులు హుందాగా మాట్లాడే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రముఖ న్యాయవాది జగ్గరపు మల్లిఖార్జున సూచించారు. సోమవారం కాకినాడలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడ పార్లమెంట్ ఎంపీగా గెలిపించింది దేశం నడిబొడ్డున పోరాడి కాకినాడ జిల్లా అభివృద్ధికి నిధులు తెస్తారని, కానీ ఆదిశగా కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పోరాటం లేకుండా విమర్శలు మాత్రమే చేయడం ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. ఎన్డీఏతో పొత్తులో ఉన్న బీహార్ రాష్ట్రం నిధులు తెచ్చుకోవడంలో రెండో స్థానంలో ఉందని ఎన్డీఏతో పొత్తులో ఉన్న మరో పార్టీ శివసేన ఆ రాష్ట్రానికి నిధులు తెచ్చుకోవడంలో 5వ స్థానంలో ఉందని, ఎన్డీఏ తో పొత్తులో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తెచ్చుకోవడంలో తొమ్మిదవ స్థానంలో ఉందన్నారు.వ్యాపారవేత్తలను ఎంపీలుగా పంపిస్తే వారి వ్యాపారాలు చేసుకుంటున్నారు తప్ప పార్లమెంట్ అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల ముంబైలో భుజానికి శస్త్ర చికిత్స చేయించుకున్నారని ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్లో హాస్పిటల్స్ ను అభివృద్ధి చేసి ఉంటే బొంబాయి వెళ్లి ఆపరేషన్లు చేయించుకునే పరిస్థితి ఉండేది కాదని,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేంద్రం మెడలు వంచి నిధులు తెస్తామని చెప్పిన జనసేన పార్టీ అధికారంకి రాగానే ప్రశ్నించడం మానేశారని, ఇతరులలో ఎవరైనా జనసేన పార్టీని జనసేన నాయకులను విమర్శిస్తే కేసులు నమోదు చేయడం మాత్రం నేర్చుకున్నారని విమర్శించారు. చిల్లర నాయకులతో కాకుండా పార్టీ అధినేతలు జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ పై విమర్శలు చేయాలని, చిల్లర నాయకులతో చేయించే చిల్లర మాటలను పట్టించుకునే ప్రసక్తే లేదన్నారు. రాజకీయాలలో ఉండే వ్యక్తులు హుందాగా మాట్లాడాలని హితవు పలికారు.

## చిత్తూరుకు గర్వకారణం..రాష్ట్ర విజిలెన్స్ కమిటీలో రియల్ సంస్థ ఎస్. రామారావు

**- ప్రభుత్వేతర సభ్యునిగా రాష్ట్ర ప్రభుత్వ నియామకం**



**చిత్తూరు మన జనప్రగతి జూలై 13:**–చిత్తూరు జిల్లాకు చెందిన రూరల్ ఎడ్యుకేషన్ అండ్ లిబర్టీ (రియల్) సంస్థ వ్యవస్థాపక సభ్యులు, కార్యదర్శి ఎస్. రామారావును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీలో ప్రభుత్వేతర (నాన్–అఫీషియల్) సభ్యునిగా నియమించింది. వినియోగదారుల వ్యవహారాలు,ఆహార & పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఈ నియామకం చేపట్టడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం 2026 జూన్ 30న జారీ చేసిన జి.ఓ.ఎం.ఎస్. నెం.8 ప్రకారం రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీని పున ర్వ్యవస్థీకరిస్తూ,మూడు సంవత్సరాల పదవీకాలానికి ఈ నియామకాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఆహార భద్రత, పోషకాహారం, వినియోగదారుల సంక్షేమం, ప్రజా సేవల రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఈ కమిటీలో చోటు కల్పించారు.గ్రామీణాభివృద్ధి, వినియోగదారుల హక్కుల పరిరక్షణ, విద్యా ప్రోత్సాహం, సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమలులో రియల్ సంస్థ అందిస్తున్న సేవలకు గుర్తింపుగానే ఎస్. రామారావుకు ఈ బాధ్యత లభించిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ సందర్భంగా ఎస్. రామారావు మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర స్థాయి బాధ్యత అప్పగించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)ను మరింత పారదర్శకంగా,సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు,వినియోగదారుల హక్కుల పరిరక్షణకు, ఆహార భద్రతా పథకాల సమర్థవంతమైన అమలుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.రామారావు నియామకంపై రియల్ సంస్థ సభ్యులు, సామాజిక కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన అనుభవం,నిబద్ధత రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ కార్యకలాపాలకు విశేషంగా ఉపయోగపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## విమర్శిస్తే దాడులా..? ఇది మీకు తగునా ఎమ్మెల్యే గారు..?


- మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఫైర్



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 13:**–ఆదివారం జరిగిన దాడి యత్నం ఘటనపై మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలు, ఉపయోగించిన భాషను ఖండించిన ఆయన, వయసును గౌరవిస్తూ అదే భాషలో తాను స్పందించడం లేదని అన్నారు. రాష్ట్రంలో రెండేళ్ల కూటమి పాలనలో అభివృద్ధి కంటే దోపిడీ, ప్రజావ్యతిరేక పాలనే కనిపిస్తోందని ఆయన విమర్శించారు. వ్యాపార రంగం కుదేలైందని, ప్రభుత్వ ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా ప్రభుత్వం విఫలమైందని, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం కారణంగా విద్యార్థులు చదువులకు దూరమవుతున్నారని ఆరోపించారు. ప్రొద్దుటూరులో అక్రమ ఇసుక రవాణా, అక్రమ బియ్యం వ్యాపారం, నకిలీ మద్యం విక్రయాలు పెరిగాయని, గత ప్రభుత్వంలో మూసివేసిన జూదశాలలు తిరిగి ప్రారంభమయ్యాయని, గంజాయి వంటి మత్తు పదార్థాల వ్యాప్తితో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని రాచమల్లు ఆరోపించారు. టెండర్ల వ్యవహారంలో అక్రమాలు జరిగాయని, కాంట్రాక్టర్లను బెదిరించి తమకు అనుకూలంగా పనులు చేపట్టిస్తున్నారని, నాసిరకం పనులతో ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఎమ్మెల్యేపై విమర్శలు చేశారు. ఈ అంశాలను ప్రజాస్వామ్యబద్ధంగా మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని ప్రయత్నిస్తే ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, అనుచరులు తమపై దాడికి యత్నించడం అత్యంత ఖండనీయమని అన్నారు. టీడీపీ నేత ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎస్ఎస్ మాల్ వ్యవహారంపై ప్రశ్నించిన సందర్భంలో కూడా దాడులు జరిగాయని ఆరోపించిన రాచమల్లు, విపక్షాలపై హింసాత్మక రాజకీయాలు చేయడం అధికార పక్షానికి అలవాటైందని విమర్శించారు. తాము అధికారంలో ఉన్న సమయంలో మార్కెట్ పరిశీలనకు వచ్చిన వరదరాజుల రెడ్డిని ఎప్పుడూ అడ్డుకోలేదని, అదే తమ అహింసా వైఖరికి నిదర్శనమని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## అరటి,చీని రైతులు పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- మండల ఉద్యాన అధికారి దీప**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 13:**–ఆసక్తిగల అరటి,చీని రైతులు వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల ఉద్యానవన అధికారి బి.దీప పేర్కొన్నారు.అరటి రైతు ఎకరాకు రూ 3061 ప్రీమియం చెల్లించాలన్నారు.అలాగే చీని రైతులు ఎకరాకు రూ 2782 ప్రీమియం చెల్లించాలన్నారు. జూలై 15వ తేదీ చివరి గడువు అన్నారు.పంట రుణాలు పొందిన రైతులు ప్రీమియం చెల్లింపునకై నేరుగా బ్యాంకు ద్వారా మాత్రమే చెల్లింపులు జరపాలన్నారు.పంట రుణాలు తీసుకొని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా నేరుగా ప్రీమియం చెల్లించవలనని తెలిపారు.రైతులు ఆధార్, బ్యాంకు పాస్ బుక్,పట్టాదారు పాసుబుక్ వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు.ఏపీ ఎఫ్ ఆర్ ఎస్ నందు రిజిస్టర్ చేయించుకున్న రైతులు మాత్రమే బీమా చెల్లింపునకు అర్హులని తెలిపారు.రైతులు తమ దగ్గరలోని రైతు సేవా కేంద్రాలను సందర్శించి పూర్తి సమాచారం తెలుసుకుని ప్రీమియం చెల్లించాలని కోరారు.ఇది కేవలం మండలంను యూనిట్ గా తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

## పులివెందుల రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

**మంత్రి నిమ్మల రామానాయుడు సహకారంతో పులివెందుల కాలువల ప్రక్షాళన**

**పులివెందుల టీడీపీ నియోజకవర్గం ఇంచార్జ్ బీటెక్ రవి**






**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 13:** ప్రస్తుతం పులివెందుల ప్రాంత రైతులకు సాగునీరు అత్యంత ఆవశ్యకంగా మారిన నేపథ్యంలో కాలువల ఆధునీకరణ,ప్రక్షాళన పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నట్లు కూటమి నాయకులు బీటెక్ రవి పేర్కొన్నారు.గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల కాలువల్లో జమ్ము చెట్లు పెరిగిపోయి నీటి ప్రవాహానికి తీవ్ర అడ్డంకులు ఏర్పడ్డాయని ఆయన విమర్శించారు.రైతులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు బీటెక్ రవి తెలిపారు.తుంగభద్ర హెచ్ఎల్‌సి చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి మరియు అధికారుల సమన్వయంతో పులివెందుల ప్రాంతానికి ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని దాదాపు రూ.కోటి నుండి కోటి ఇరవై లక్షల రూపాయల వ్యయంతో కాలువలన్నింటినీ శుభ్రం చేయించడం జరిగిందని ఆయన వెల్లడించారు.లింగాల డీప్ కట్ ప్రాంతంలో జరుగుతున్న పనులను బీటెక్ రవి స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ లింగాల డీప్ కట్‌లో ఇంకా నాలుగైదు రోజుల పని మిగిలి ఉందని ఈ ప్రాంతంలో జమ్ము,చెట్లను పూర్తిగా తొలగిస్తే పులివెందులలోని లింగాల, పీబీసీ కాలువలకు నీరు సాఫీగా అందుతుందన్నారు.వేంపల్లి పరిధిలోని నందిపల్లి చెరువును నీటితో నింపి మరో 10 రోజుల్లో చిన్నచిన్న మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు.దీనివల్ల నీరు పాపాఘ్ని నదికి చేరి,చింతరాంపల్లి ఆకుతోటల రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నీరందుతుందని స్పష్టం చేశారు.వేముల,వేంపల్లి పత్తి రైతులు ఆనందంగా ఉండేలా పటిష్టమైన వాటర్ మేనేజ్‌మెంట్ చేశామని,ఒక్క ఎకరా పత్తి పంట కూడా నీరు అందక దెబ్బతిన్నట్లు కంప్లైంట్ రాలేదని ఆయన గర్వంగా పేర్కొన్నారు.కాలువల మెయింటెనెన్స్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం మంత్రి నిమ్మల రామానాయుడు,హెచ్ఎల్‌సి చైర్మన్‌తో చర్చిస్తున్నట్లు బీటెక్ రవి తెలిపారు.రాబోయే 10 నుండి 15 ఏళ్ల పాటు మోటార్లు గాని మెయింటెనెన్స్ గాని చెడిపోకుండా ఉండేలా ప్రత్యేక అంచనాలు తయారు చేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు.ఈ సంవత్సరం 'ఎల్ నినో' ప్రభావం ఉండే అవకాశం ఉందనే అంచనాల నేపథ్యంలో రైతులందరూ నీటిని వృధా చేయకుండా అత్యంత పొదుపుగా జాగ్రత్తగా వాడుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి,లింగాల మండల సీనియర్ నాయకులు జొన్నలగడ్డ దనుంజయ నాయుడు (పార్నపల్లె ధన),పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్,నల్లాగారి భాస్కర్ రెడ్డి కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

మనజనప్రగతి
14 - 07 - 2026

# రాజకీయ నాయకులను నమ్మి యువత మోసపోకండి




**కాకినాడ మన జనప్రగతి జూలై 10:**-గతంలో రాజకీయ నాయకులు సొంత డబ్బులతో రాజకీయం చేసేవారు కానీ ప్రస్తుతం ఉన్నటువంటి కాలంలో రాజకీయాల్లో సంపాదించుకోవడం కోసమే వస్తున్నారు తప్ప ప్రజలకు సేవ చేద్దామని ఉద్దేశం ఉన్నవారు చాలా తక్కువ అని కాకినాడ నగరంలో ప్రసిద్ధి చెందిన గాంధీ పార్క్ ఆవరణలో ఆరోగ్యం కాపాడుకోవడం కోసం వచ్చే చాలామంది చర్చించుకునే మాట ఏమిటంటే గతంలో రాజకీయాల్లోకి వచ్చేవారు తమ మార్కును చూపించుకునేందుకు శతవిధాల ప్రయత్నించడమే కాకుండా ఆ ప్రాంతంలో ఉన్న యువత ఎవరైనా ఖాళీగా ఉంటే పిలిచి ఒరే బాబు ఫలానా చోట ఉద్యోగం ఉంది వెళ్లి జాయిన్ అవ్వు నా పేరు చెప్పు అని వెళ్లడానికి డబ్బులు లేకపోతే వారి సొంత డబ్బులు ఇచ్చి పంపించి ఉద్యోగాలు ఇప్పించే వారని, కానీ ప్రస్తుతం ఉన్న తరుణంలో ఉద్యోగం ఇప్పించకపోగా వారిని సొంత ప్రయోజనాలకు వాడుకుంటూ ఎంత చదువుకున్న చదువుకున్న దానికి ఫలితం లేకుండా వాడు ఉద్యోగానికి వెళితే వీరి వెనకాల ఎవరు తిరగడానికి ఉండరేమో అని భయంతో వారిని ఎందుకు పనికిరాకుండా చేస్తున్నారని మాట్లాడుకోవడం చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది. నిజానికి చెప్పాలంటే వారన్నదే నిజమని రాజకీయాల్లోకి వచ్చి ఎన్నో ఎకరాలు పాడు చేసుకున్న నాయకులను చూసామని ప్రస్తుతం కేవలం డబ్బు సంపాదన కోసమే రాజకీయాల్లోకి వస్తున్నారని పగలు ప్రతిపక్షం స్వపక్షం తిట్టుకోవడం రాత్రులు మాట్లాడుకుని వాటాలు పంచుకోవడం తప్ప అసలు ప్రాంతాలను అభివృద్ధి చేద్దామని గాని యువతకు ఉద్యోగాలు పుట్టిందాం అని గాని ఎవరికీ ధ్యాస లేదని కేవలం డబ్బు సంపాదనే జయంగా ఉన్నారని కొంతమంది వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు.

# పులివెందులలో మార్పు దిశగా యువత అడుగులు

- టీడీపీ వైపు పెరుగుతున్న ప్రజా మద్దతు
- కూటమి ప్రగతికి ఆకర్షితులై టీడీపీలోకి భారీ చేరికలు
- కండువాలు కప్పి ఆహ్వానించిన బీటెక్ రవి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 13:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి పాలన,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వానికి ఆకర్షితులై వైఎస్సార్‌సీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. పులివెందుల నియోజకవర్గంలో వైస్సార్సీపీకి గట్టి షాక్ తగిలింది.పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నలంద స్కూల్ సమీపంలో ఎర్ర జగదీష్ రెడ్డి (పెద్దకుడాల జగదీష్) ఆధ్వర్యంలో పురంశెట్టి వేణు,ఆయన అనుచరులు అచ్యుత మనోహర్,అచ్యుత రాము,గోల్డ్ సురేష్,మహబూబ్ బాషా,దేవిరెడ్డి కార్తీక్ రెడ్డితో పాటు మరో 40 మంది వైఎస్సార్‌సీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు.అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని బలిజ సంఘం కార్యాలయం వెనుక వైపు డిష్ శివ ఆధ్వర్యంలో విగ్గు, యతీష్,బద్రి,మల్లి,నాగ,రాజేష్,నందుతో పాటు మరో 20 కుటుంబాలు టీడీపీ గూటికి చేరాయి.ఈ చేరికల కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన సభ్యులు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి కోసం బీటెక్ రవి నిరంతరం చేస్తున్న కృషికి ఆకర్షితులై తాము టీడీపీలో చేరినట్లు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ యువత టిడిపి వైపు ఆకర్షిణితమవడం పులివెందుల రాజకీయ మార్పుకు సంకేతం అని గత మున్సిపల్ పాలనలో ప్రజాధనా దుర్వినియోగం అభివృద్ధి పనుల్లో అవకతవకలు జరిగాయని విమర్శించారు పాలనలో మార్పు అవసరమని అభిప్రాయంతో ప్రజలు టిడిపికి అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నారని అన్నారు కాపు,బలిజ,బీసీ,ముస్లిం వర్గాలకు చెందిన యువత పెద్ద ఎత్తున పార్టీల చేరడం గమనార్హమన్నారు.ప్రస్తుతం పులివెందులలో మార్పు కోరుకునే ప్రజాభిప్రాయం బలపడుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో పులివెందుల టీడీపీ పట్టణ అధ్యక్షుడు అన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి,పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దరు వెంకట్రామిరెడ్డి,రాష్ట్ర హజ్ & ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాష,నల్లాగారి భాస్కర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్,తుమ్మలపల్లె ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డి, ఖాసీం,పులివెందుల మండల అధ్యక్షుడు మర్తల జగన్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాట్సాప్ గ్రూప్ అడ్మిన్‌లకు ఎస్.ఐ మహేష్ హెచ్చరిక



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జులై 14:-** సుండుపల్లి మండలంలోని వాట్సాప్ గ్రూపుల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు,అసభ్యకర పోస్టులు,వివాదాస్పద సందేశాలు ప్రచారం చేస్తే సంబంధిత గ్రూప్ అడ్మిన్‌లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేష్ హెచ్చరించారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే పోస్టులు చేస్తున్నట్లు పోలీసుల దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి గ్రూపులపై పోలీసులు నిఘా ఉంచినట్లు తెలిపారు. సామాజిక శాంతి భద్రతలకు భంగం కలిగించే పోస్టులు,తప్పుడు ప్రచారాలకు దూరంగా ఉండాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మహేష్ స్పష్టం చేశారు.

# నిరుపేద పెంచలయ్యకు 'మన ఊరికోసం' చేయూత

- దాతల సహకారంతో రూ.14,400 ఆర్థిక సాయం అందజేత
- మరిన్ని దాతలు ముందుకు రావాలని సంస్థ పిలుపు



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 13:-** సిద్ధవటం మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ ఎస్.కె.ఆర్. నగర్ హరిజనవాడకు చెందిన నిరుపేద కార్మికుడు మారుతోటి పెంచలయ్యకు 'మన ఊరికోసం' స్వచ్ఛంద సేవా సంస్థ అండగా నిలిచింది. వృత్తిరీత్యా పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పెంచలయ్యకు కుడికాలికి ఏర్పడిన చిన్న గాయం,అధిక మధుమేహం కారణంగా తీవ్రస్థాయికి చేరడంతో వైద్యుల సూచన మేరకు కాలును తొలగించాల్సి వచ్చింది. దీంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న 'మన ఊరికోసం' స్వచ్ఛంద సేవా సంస్థ దాతల సహకారంతో విరాళాలు సేకరించి సోమవారం బాధితుడికి రూ.14,400 ఆర్థిక సాయం అందజేసింది. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ అవ్వారు రవిశంకర్ మాట్లాడుతూ, పెంచలయ్య పూర్తిగా కోలుకునే వరకు అతని కుటుంబ పోషణ, వైద్య ఖర్చుల కోసం మరింత మంది దాతలు ముందుకు వచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పుత్తా సుధీర్,జానపాటి సుబ్బరాయుడు, దాసరి వినోద్ కుమార్ పాల్గొన్నారు.

# వర్షం కోసం రైతులు పూజలు....



**వీరబల్లి మన జనప్రగతి జులై 13:-**మండలం పరిధిలో ఓధివీడు పంచాయతీ లో కావలిపల్లి కు చెందిన చమ్మర్థి సుబ్బరామరాజు వారి కుటుంబ సభ్య లు ఆధ్వర్యంలో రైతులంతా కలిసి వర్షం రావాలంటు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎద్దుల బండి కట్టి అందులో పూజా సామాగ్రి భోజనాలు తప్పట్ల తాళాలతో పూరి వీధుల్లో ఊరేగింపు చేస్తూ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుకు ఏరువాక నెల ప్రారంభం కావడంతో ఇంతవరకు వర్షాలు పడక వరి నాట్లు నాటక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కనీసము పూజలు అన్నా చేస్తే వరుణ దేవుడు కరుణిస్తాడని ఆశతో ఈ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అంతేకాక గత మూడు రోజుల క్రితం వర్షం కోసం కొత్తచెరువు కట్టవ మీద మూగ జంతువులను బలి ఇచ్చి ప్రత్యేక పూజలు చేయడం కూడా జరిగిందన్నారు. వర్షం కోసం ఎదురు చూస్తూ రైతులు అనేక ఆశలతో ఎదురుచూస్తున్నారు.ఇప్పటికే వర్షాలు పడి రైతులు పంట పొలాల్లో వారి వారి పనుల్లో వరి నాటులు నాటుతూ బిజీగా ఉండే వారం అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం వర్షాకాలము ప్రారంభమై రెండు నెలలుగా వస్తున్న ఇంతవరకు వర్షాలు రాకపోవడంతో రైతులు దిక్కు దోసెలు పరిస్థితుల్లో శతమాతమవుతున్నారు. వరి నారు పోసుకుని రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు.కనీసం పూజ్యులైన చేస్తే వర్షం వస్తదని ఆశతో ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

# ప్రతి పాఠశాలలో స్కౌట్ యూనిట్ తప్పనిసరి

**- స్కౌట్ జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహా రెడ్డి**



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జులై 13:-**జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను ఏర్పాటు చేసి, జూలై 31లోపు విద్యార్థుల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి సూచించారు.రాయచోటి డైట్‌లోని జిల్లా స్కౌట్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలల్లో కబ్‌బుల్‌బుల్, ఉన్నత పాఠశాలల్లో స్కౌట్‌గైడ్, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో రోవర్‌రేంజర్ యూనిట్లను నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయవచ్చని తెలిపారు.స్కౌటింగ్ ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాభావం, వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యత వంటి విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. అలాగే శారీరక, మానసిక, సామాజిక వికాసానికి స్కౌటింగ్ దోహదపడుతుందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఎం.ఎస్. నెం. 27 ప్రకారం శిక్షణ పొంది సర్టిఫికెట్ కలిగిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ట్రిపుల్ ఐటీ, పాలిటెక్నిక్, మెడికల్ తదితర విద్యా ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో అమలులో ఉన్న నిబంధనల మేరకు రిజర్వేషన్ సౌకర్యాలు లభిస్తాయని తెలిపారు.ఈ నేపథ్యంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు తమ పరిధిలోని ప్రతి విద్యాసంస్థలో స్కౌట్ యూనిట్ల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇచ్చి, అధిక సంఖ్యలో విద్యార్థులను నమోదు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ జిల్లా ట్రెజరర్ మార్ల ఓబుల్ రెడ్డి, రేంజర్ లీడర్లు ఉషా మాధురి, నిర్మల , డైట్ అధ్యాపకులు వెంకటసుబ్బారెడ్డి, గిరిబాబు యాదవ్, ఇలియాస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ సీ.ఈ.ఓగా సుధాకర్ రెడ్డి.



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జూలై 13:-**కర్నూలు జిల్లా పరిషత్ సీఈవోగా ఆర్. సుధాకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరిని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలి శారు. నూతన జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారిగా (సీఈవో) పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కలెక్టర్ కు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పరిషత్ అభివృద్ధి కోసం పాటుపడతానని ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి తెలిపారు.

# ఎస్టీ యానాదుల యువకుడికి ఏఎంసీ డైరెక్టర్ పదవి..

- చెంచులక్ష్మి కాలనీలో హర్షం

**- అతికారి క్రిష్ణకు కృతజ్ఞతలు**



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 13:-**సిద్ధవటం మండల కేంద్రంలోని చెంచులక్ష్మి కాలనికి చెందిన ఎస్టీ యానాదుల సామాజిక వర్గానికి చెందిన యువకుడు బయన్నకు వ్యవసాయ మార్కెట్ కమిటీలో డైరెక్టర్ పదవి లభించడంతో కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ స్థాయిలో అట్టడుగు వర్గాలకు ప్రాధాన్యం కల్పించాలన్న జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ఈ అవకాశం లభించిందని స్థానికులు పేర్కొన్నారు. రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి కృష్ణ సహకారంతో ఈ పదవి రావడం పట్ల ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీవాసులు మాట్లాడుతూ, తమలాంటి నిరుపేద కుటుంబాలను గుర్తించి బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందన్నారు. గతంలోనూ ఆర్థికంగా, సామాజికంగా తమకు అండగా నిలిచిన అతికారి కృష్ణకు ఎప్పటికీ రుణపడి ఉంటామని, ఆయన వెంటే తమ కుటుంబాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీలో సంబరాలు నిర్వహించగా, ఏఎంసీ డైరెక్టర్ మహబూబ్ బాషా (బాబీ), కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పీసీఎల్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం




**సిద్ధవటం మన జనప్రగతి జూలై 13:-**కడపచెన్నై జాతీయ రహదారిపై భాకరాపేట సమీపంలోని హెచ్‌పీసీఎల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ కంపెనీలో సోమవారం హెచ్‌పీసీఎల్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. హెచ్‌పీసీఎల్ ప్రతినిధులు మాట్లాడుతూ, రక్తదానం అత్యున్నత మానవతా సేవ అని, ఒక యూనిట్ రక్తం పలువురు రోగులకు ప్రాణదాతగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో కడప రిమ్స్ వైద్య బృందం సేవలందించగా, హెచ్‌పీసీఎల్ కడప లైన్ ఇన్‌చార్జి గౌతమ్ కుమార్, డిపో మేనేజర్ సతీష్ కుమార్, టెర్మినల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలి

**- వైసిపి నాయకుడు రాచినేని వేణుగోపాల్**



**వేంపల్లె మన జనప్రగతి జూలై 13:-**రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని వైసిపి నాయకుడు రాచినేని వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం నేషనల్ హైవేస్ అథారిటీ అధికారి సురేంద్రనాథ్ రెడ్డి తో కలిసి రహదారులపై హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రధానంగా కడప - పులివెందుల బైపాస్ లోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వేళ్లే క్రాసింగ్ రోడ్డు ప్రాంతంలో హెచ్చరిక బోర్డు, జీబ్రా లైన్, స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలన్నారు. వేగం నియంత్రణ, ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రాంతాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో స్పందించిన సంబంధిత అధికారి తగిన చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారన్నారు.

# డా.బి.ఎస్ రావుకు ఘన నివాళులు

**● మూడో వర్ధంతి సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల్లో నివాళి కార్యక్రమాలు**




**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జూలై 13:-** శ్రీచైతన్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు, కీర్తిశేషులు డా.బి.ఎస్.రావు మూడో వర్ధంతి సందర్భంగా రాయచోటి పట్టణంలోని శ్రీచైతన్య విద్యాసంస్థల అన్ని బ్రాంచ్‌లలో సోమవారం ఘనంగా నివాళు లర్పించారు. కడప డివిజన్ ఏజీఎం డి. రమణయ్య ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో ఆయా బ్రాంచ్‌ల ప్రిన్సిపాల్‌లు,అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శ్రీచైతన్య ఇంటర్నేషనల్ బోర్డింగ్ స్కూల్ (సీబీఎస్ఈ)లో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో ప్రాంతీయ సంచారకులు మహబూబ్ బాషా, ప్రిన్సిపల్ కళాభారతి, వైస్ ప్రిన్సిపల్ కె. జీవానందం, జి. రవి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో ముందుగా డా.బి.ఎస్.రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహబూబ్ బాషా మాట్లాడుతూ, శ్రీచైతన్య విద్యాసంస్థను స్థాపించి నాణ్యమైన, విలువలతో కూడిన విద్యను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన మహనీయుడు డా. బి.ఎస్.రావు అని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడం ద్వారా నిజమైన నివాళి అర్పించగలమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా డా. బి.ఎస్.రావు విద్యారంగానికి చేసిన విశిష్ట సేవలను స్మరించుకుంటూ పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

# డీజల్,పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి

**● ఏపిసిసి మీడియా చైర్మన్ డా.తులసిరెడ్డి**




**వేంపల్లె మన జనప్రగతి జూలై 13:-**ఇటీవల పెంచిన డీజల్, గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని ఏపిసిసి మీడియా చైర్మన్ డా.తులసిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం కారణం సాకుగా చూపి కేంద్రంలోని మోడి ప్రభుత్వం డీజల్, పెట్రోల్ పై రూ.8 లు, వంటగ్యాస్ సిలిండర్ పై రూ.89 లు, కమర్షియల్ గ్యాస్ సిలిండర్ పై రూ.1390 లకు పెంచిందని తులసిరెడ్డి మండిపడ్డారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ పెంచిన ధరలను కేంద్ర ప్రభుత్వం తగ్గించడం లేదన్నారు. అలాగే కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాలతో సమానంగా పెట్రోల్, డీజల్ ధరలు ఉండేలా చేస్తామని కూటమి పార్టీలు ఎన్నికల సందర్భంలో ప్రజలకు హామీ ఇచ్చారన్నారు. రెండేళ్లైనా ఇప్పటికీ ఆ ప్రయత్నం చేయలేదని కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. దీనికి ప్రధానమైన కారణం ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లో పెట్రోల్, డీజల్ పై వ్యాట్ శాతం ఎక్కువని వెల్లడించారు. దీనికి తోడు అదనపు వ్యాట్, రోడ్డు సెస్సు ఉన్నాయన్నారు. ఎన్నికల హామీ మేరకు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పొరుగున ఉన్న రాష్ట్రాలకు సమానంగా పెట్రోల్, డీజల్ ధరలు ఉండేలా చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగం రామకృష్ణారెడ్డి, సుబ్రమణ్యం, దృవకుమార్ రెడ్డి, అమర్, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివోహం అన్నప్రసాద సేవలో పాల్గొన్న రాచమల్లు దంపతులు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 13:-**ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రొద్దుటూరులోని రామేశ్వరం ప్రాంతంలో ఉన్న శ్రీ హనుమత్ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించిన "శివోహం అన్నప్రసాద" కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించిన రాచమల్లు దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డిస్తూ సేవా కార్యక్రమంలో భాగమయ్యారు. వారి సేవాభావాన్ని భక్తులు, ఆలయ నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, 28వ వార్డు మాజీ కౌన్సిలర్ పాతకోట వంశీధర్ రెడ్డి, పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి దర్శనం చేసుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా నిర్వహించిన ఈ శివోహం అన్నప్రసాద కార్యక్రమం భక్తి, సేవా భావానికి ప్రతీకగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# నేడు శివాలపల్లి శ్రీ వీరభద్ర లక్ష్మీనరసింహా స్వామి అమావాస్య పూజలు



**చెన్నూరు మన జనప్రగతి జూలై 13:-** చెన్నూరు మండలం శివాల పల్లి లో జింకల వంక ప్రక్కన వెలసిన శ్రీ వీర భద్ర లక్ష్మీ నరసింహా స్వామి వారి ఆలయం నందు ఈ జ్యేష్ఠ బహుళ అమావాస్య మంగళవారం ఉదయం 7:00 గంటలకు స్వామి వారికి పంచామృత పంచాభిషేకము నిర్వహిస్తున్నారుకోరిన కోరికలు తీర్చే శ్రీ వీర భద్ర లక్ష్మీ నరసింహా స్వామి వారికి అభిషేక పూజలుఉభయ దాతలు కీర్తిశేషులు దాదిరెడ్డి సుబ్బారెడ్డి గారి జ్ఞాపకార్థం వారి సతీమణి దాదిరెడ్డి భాగ్యమ్మ వారి కుమారుడు దాదిరెడ్డి సుధీర్ రెడ్డి వీరి సతీమణి దాదిరెడ్డి మధు మాలిక వీరి కుమార్తెలు దాదిరెడ్డి వేదాన్షిక ,దాదిరెడ్డి దార్షిక మరియు వారి కుటుంబ సభ్యులు చేతులు మీదుగా ఆలయం ప్రధాన అర్చక పురోహితులు శ్రీ కిరణ్ కుమార్ శర్మ వేద మంత్రోజ్వాలాల మధ్య స్వామివారికి అభిషేక పూజలు నిర్వహిస్తున్నారు.స్వామివారికి వస్త్రాలు పూలు పండ్లు పాలు నెయ్యి దాదిరెడ్డి భాగ్యమ్మ కుటుంబ సభ్యులు సమర్పిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని ఆలయ వ్యవస్థాపకులు శ్రీ పొట్టి పా టి ప్రతాప్ రెడ్డి ఏర్పాట్లు చేశారు పూజల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందివ్వనున్నారు.

# ఎలక్ట్రికల్ కార్మికులకు ప్రభుత్వం ఆదుకోవాలి

**● ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ నేతలు**

**● ఏ సంక్షేమ పథకం అందడం లేదని ఆవేదన**



**వేంపల్లె మన జనప్రగతి జూలై 13:-**ఎలక్ట్రికల్ కార్మికుల సంక్షేమానికి భరోసా కల్పిస్తూ ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా ప్రభుత్వం ఆదుకోవాలని ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీహరిరావు,ఉపాధ్యక్షుడు పాల్ రాజ్ లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక అసోసియేషన్ సమావేశంలో వారు మాట్లాడారు. ఎలక్ట్రికల్ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వీరికి అండగా నిలిచేటందుకు ఇచ్ఛాపురం నుండి అనంతపురం వరకు సభ్యత్వ నమోదు సమగ్ర చైతన్య యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా సమగ్ర చైతన్య యాత్ర సోమవారం వేంపల్లె వరకు విజయవంతంగా చేరుకుందన్నారు. ఈ సమగ్ర చైతన్య యాత్ర ద్వారా ఎలక్ట్రికల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సమిష్టి కృషితో ఈ కార్యసాధన సాధ్యపడుతుందని,కావున ప్రతి ఒక్కరూ ఐక్యతగా ఉండాలని ఆకాంక్షించారు. త్వరలోనే బహిరంగ సభ ఏర్పాటు చేసి, తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎలక్ట్రికల్ కార్మికులకు అందడం లేదన్నారు. తమని విస్మరిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దస్తగిరి, జిల్లా ఉపాధ్యక్షుడు సుబహాన్,వేంపల్లె మండల గౌరవ అధ్యక్షుడు అబ్దుల్ హాకీం, అధ్యక్షుడు మునికుమార్, ప్రధాన కార్యదర్శి యస్దాన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

# డీఈఈసెట్-2026 వెబ్ ఆప్షన్ల నమోదుకు అవకాశం

**● అభ్యర్థులు నిర్ణీత షెడ్యూల్‌ను తప్పనిసరిగా పాటించాలి**

**● డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి**



**అన్నమయ్య జిల్లా బ్యూరో జూలై 13:-**ఆంధ్రప్రదేశ్ డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ప్రవేశ పరీక్ష (డీఈఈసెట్2026)లో అర్హత సాధించిన అభ్యర్థులకు ప్రభుత్వ, ప్రైవేట్ డి.ఎల్.ఎడ్.కళాశాలల్లో ప్రవేశాల కోసం జూలై 14 నుంచి 18 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు రాయచోటి డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి తెలిపారు.సోమవారం డైట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అభ్యర్థులు నమోదు చేసిన వెబ్ ఆప్షన్ల ఆధారంగా జూలై 20 నుంచి 23 వరకు సీట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టనున్నట్లు వెల్లడించారు.సీట్లు కేటాయించబడిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ నుంచి తాత్కాలిక ప్రవేశ పత్రాన్ని డౌన్‌లోడ్ చేసుకుని, జూలై 24 నుంచి 29 వరకు సంబంధిత ప్రభుత్వ డైట్ కళాశాలలో ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరై ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని సూచించారు.పరిశీలన అనంతరం తుది ప్రవేశ పత్రం జారీ చేయబడుతుందని తెలిపారు.డి.ఎల్.ఎడ్. మొదటి సంవత్సరం తరగతులు జూలై 30 నుంచి ప్రారంభమవుతాయని పేర్కొన్న ఆయన, అర్హత సాధించిన అభ్యర్థులందరూ నిర్ణీత గడువులో వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకుని,ధ్రువపత్రాల పరిశీలనకు తప్పనిసరిగా హాజరై తమకు కేటాయించిన కళాశాలలో ప్రవేశం పొందాలని సూచించారు.ఈ సమావేశంలో డైట్ అధ్యాపకులు మార్ల బాబుల్ రెడ్డి, గిరిబాబు యాదవ్, తిరుపతి శ్రీనివాస్,మహమ్మద్ ఇలియాస్, కలీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# 1200 పోస్టులకు ఇండెంట్.. భర్తీ మాత్రం 1120 మాత్రమే

**● మిగిలిన ఖాళీలపై స్పష్టత కోరుతున్న అభ్యర్థులు**

**● ఆర్‌టీఐ సమాధానంపై చట్టపరమైన ప్రశ్నలు**

**● జోన్ కార్యాలయానికి దరఖాస్తు బదిలీ చేయకపోవడంపై విమర్శలు**



**అనంతపురం మన జనప్రగతి జూలై 13:-**ఉమ్మడి అనంతపురం జిల్లాలో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల నియామకాలపై దాఖలైన ఆర్‌టీఐ దరఖాస్తుకు జిల్లా కోఆర్డినేటర్ కార్యాలయం స్పందించింది. దరఖాస్తుదారు సి.ఎం. సిద్ధప్ప కోరిన వివరాలకు సమాధానంగా, మొత్తం 1,200 పోస్టులకు ఇండెంట్ పంపగా, మెరిట్ ఆధారంగా 1,120 పోస్టులను మాత్రమే భర్తీ చేసినట్లు వెల్లడించింది.మిగిలిన పోస్టులు మెరిట్ జాబితాలో అర్హులైన అభ్యర్థులు అందుబాటులో లేకపోవడంతో ఖాళీగా మిగిలాయని, ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత వాటిని కూడా మెరిట్ ప్రకారం భర్తీ చేస్తామని తెలిపింది.ఎంపికైన అభ్యర్థుల పూర్తి వివరాలు, జోన్‌వారీ పోస్టింగ్‌లు, పాఠశాలల వారీ నియామకాల సమాచారం తమ కార్యాలయంలో లేదని, అవి సంబంధిత జోన్ కార్యాలయాల పరిధిలో ఉన్నాయని పేర్కొంది.ఆర్‌టీఐ చట్టంలోని సెక్షన్ 5(4), 6(3) ప్రకారం అవసరమైతే సంబంధిత కార్యాలయం నుంచి సమాచారం సేకరించాల్సిన లేదా దరఖాస్తును సంబంధిత అధికారికి బదిలీ చేయాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, "మా కార్యాలయంలో సమాచారం లేదు" అని మాత్రమే సమాధానం ఇవ్వడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# చెత్తను సంపదగా మార్చాలి.. ఎంపీడీవో విజయభాస్కర్





**బొమ్మనహల్ మన జనప్రగతి జూలై 13:-**మండలంలోని ఉంతకల్లు గ్రామాన్ని మండల ఎంపీడీవో విజయభాస్కర్ సోమవారం సందర్శించారు,ఈ సందర్భంగా గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అదేవిదంగా చెత్త నుంచి సేంద్రియ ఎరువులు తయారు చేసే విధానాన్ని పరిశీలించి, వాటి వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు తెలియజేసేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామాభివృద్ధి అధికారికి సూచించారు,అలాగే తయారయ్యే సేంద్రియ ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచుతూ వాటి విక్రయాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు, గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించడంతో పాటు చెత్తను సద్వినియోగం చేసుకుని ఆదాయ వనరుగా మలచే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రీన్ అంబాసిడర్లు, అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి అందరూ సహకరించాలి

**- జాయింట్ కలెక్టర్, ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్ గోవిందరావు.**



**తిరుపతి మన జనప్రగతి జూలై 13:-**నియోజకవర్గ పరిధిలో పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేసేందుకు అందరూ సహకరించాలని 167 - నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేకాధికారి, జాయింట్ కలెక్టర్ గోవిందరావు అన్నారు. నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవితో కలిసి సోమవారం రాయల్ చెరువు రోడ్డులోని 156, 157, 158, 159 పోలింగ్ కేంద్రాల బూత్ లెవెల్ ఏజెంట్లు (బి.ఎల్.ఏ), బూత్ లెవెల్ ఆఫీసర్ల (బి.ఎల్.ఓ)తో సమావేశం నిర్వహించారు. ఖచ్చితమైన, పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారు చేసేందుకు ప్రత్యేక ఓటర్ల సవరణ పక్రియ నిర్వహిస్తున్నామని అన్నారు. మంగళ వారం తో ఈ ప్రక్రియ పూర్తి అవుతుంది అన్నారు. అనంతరం ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఈ జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. అందులో ఏవైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకోవచ్చునని తెలిపారు. ఈ డి టి సుధాకర్ నాయక్, బూత్ లెవెల్ ఏజెంట్లు, బూత్ లెవెల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# అందరి సహకారంతో SIR ప్రక్రియ విజయవంతం: శారదా దేవి

తిరుపతి మన జనప్రగతి జూలై 13:- 167 తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశామని ఓటర్ల నమోదు అధికారి, కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి తెలిపారు.సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మొత్తం 2,95,288 మంది ఓటర్లకు 100 శాతం ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేశామని చెప్పారు. ఇప్పటివరకు 2,02,521 (68.51%) ఫారాలు డిజిటలైజ్ చేయగా, 92,593 (31.43%) ఫారాలు వివిధ కారణాలతో డిజిటలైజ్ కాలేదన్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు దీూలు, ఎన్నికల సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేశారని, ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ప్రజలు తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైతే నిర్ణీత గడువులోగా అభ్యంతరాలు, దరఖాస్తులు సమర్పించాలని ఆమె కోరారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, అర్బన్ తహసీల్దార్ సురేష్ బాబు, ఈడిటి సుధాకర్ నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మనజనప్రగతి
14 - 07 - 2026

## 'ఎస్ఐఆర్' గడువును మూడు నెలలు పొడిగించాలి..!

**• సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.చంద్రశేఖర్,పులివెందుల ఏరియా కార్యదర్శి బి.వెంకటరాములు డిమాండ్**



**పులివెందుల మన జనప్రగతి జూలై 13:**-రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియకు ప్రస్తుత గడువు సరిపోదని, మరో మూడు నెలలు పొడిగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. చంద్రశేఖర్, పులివెందుల ఏరియా కార్యదర్శి బి. వెంకటరాములు డిమాండ్ చేశారు. సోమవారం పులివెందుల ఆర్డీవో కార్యాలయంలో పరిపాలనాధికారికి వినతిపత్రం సమర్పించిన అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ఇంకా పూర్తిస్థాయిలో ముందుకు సాగలేదని, ప్రజలకు మరియు ఎన్నికల సిబ్బందికి సరైన అవగాహన లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయాలంటే ప్రస్తుత గడువు సరిపోదని, ఎన్నికల కమిషన్ వెంటనే గడువు పెంపుపై నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఓటర్ల నమోదు కోసం నియమించిన సిబ్బందికి సాంకేతిక అంశాలపై తగిన శిక్షణ అవసరమని, గుర్తింపు పత్రాల పరిశీలనలో కూడా స్పష్టత లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పాస్‌పోర్టు, ఆధార్, రేషన్ కార్డు, పాన్ కార్డు వంటి పత్రాల వినియోగంపై కేంద్ర ప్రభుత్వ విధానాలను కూడా వారు విమర్శించారు.అదేవిధంగా దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని వారు తీవ్రంగా తప్పుబట్టారు. రైతులకు సాగు, తాగునీరు అందించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ వేముల మండల కార్యదర్శి చాంద్‌బాషా, నాయకులు సుభాన్‌బాషా, ఏఐటీయూసీ నాయకులు మల్లేష్, రూపకాంత్, పొలతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా ఇసుక, మట్టి,గ్రావెల్ రవాణా చేస్తే కఠిన చర్యలు



**చిట్వేలి మన జనప్రగతి జూలై 13:**-అనుమతి లేకుండా ఇసుక,గ్రావెల్, మట్టి అక్రమ రవాణా చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు అని రైల్వే కోడూరు గ్రామీణ సర్కిల్ సీఐ డి. శ్రీనివాసులు హెచ్చరించారు. పుల్లంపేట లోని కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని పుల్లంపేట, చిట్వేలు, ఓబులవారిపల్లి, పెనగలూరు మండలాలకు చెందిన ట్రాక్టర్, జేసీబీ యజమానులు, డ్రైవర్లతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇసుక, గ్రావెల్, మట్టి ని తవ్వడం, తరలించడం, నిల్వ చేయడం, విక్రయించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. అక్రమంగా ఇసుక, గ్రావెల్ లేదా మట్టిని తరలిస్తూ పట్టుబడిన వారి వాహనాలను సీజ్ చేసి సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా చెరువులు, కుంటలు, ఇతర ప్రభుత్వ భూముల నుంచి మట్టిని తీసుకెళ్లాలనుకుంటే తప్పనిసరిగా సంబంధిత ఇరిగేషన్ శాఖ లేదా సంబంధిత ప్రభుత్వ శాఖల నుండి ముందస్తు అనుమతి పొందాలని సూచించారు. అలాగే ఇసుక, గ్రావెల్ లేదా మట్టి రవాణా చేపట్టే వారు మైన్స్ అండ్ జియాలజీ శాఖ లేదా సంబంధిత శాఖల ద్వారా జారీ చేసిన చెల్లుబాటు అయ్యే అనుమతులు, రవాణా పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. అనుమతులు లేకుండా వాహనాలను వినియోగించడం వల్ల యజమానులు, డ్రైవర్లు అనవసరంగా చట్టపరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ట్రాక్టర్ యజమానులు తమ వాహనాలను అక్రమ రవాణాకు అద్దెకు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని, డ్రైవర్లు కూడా సంబంధిత పత్రాలు పరిశీలించిన తర్వాత మాత్రమే రవాణా చేపట్టాలని సూచించారు. ప్రజల సహకారంతో అక్రమ మైనింగ్ మరియు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. సర్కిల్ పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిరంతరం నిర్వహించబడతాయని, రాత్రి మరియు పగలు వేళల్లో కూడా వాహనాల తనిఖీలు కొనసాగుతాయని చెప్పారు.అక్రమ ఇసుక, గ్రావెల్ లేదా మట్టి తవ్వకం, రవాణా గురించి సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా కోడూరు రూరల్ సర్కిల్ పోలీసులకు తెలియజేసి ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రతిభకు పూర్వ విద్యార్థుల ప్రోత్సాహం

**- ఇంటర్ టాపర్లకు నగదు బహుమతులు అందజేత**





**ఉరవకొండ, మన జన ప్రగతి, జూలై 13:** ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించే లక్ష్యంతో ఉరవకొండలోని ఎస్.కె. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలల 198789 ఎంపీసీ, బైపీసీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ముందుకొచ్చారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన టాపర్లకు నగదు ప్రోత్సాహకాలను అందజేసి అభినందించారు.ఎస్.కె. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులకు రూ.5,000, ద్వితీయ స్థానం పొందిన వారికి రూ.2,500 చొప్పున నగదు బహుమతులు అందించారు. ఇదే విధంగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలోనూ రెండు గ్రూపుల టాపర్లకు నగదు ప్రోత్సాహకాలు ప్రదానం చేశారు.ఎస్.కె. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ విభాగంలో ఎస్. గణేశ్వర్ (982) ప్రథమ స్థానం, ఎస్. వెంకటనాగ తేజల్ (929) ద్వితీయ స్థానం సాధించగా, బైపీసీ విభాగంలో కె. ఫరీద్ అలీ (873) ప్రథమ స్థానం, బి. లోకేష్ (812) ద్వితీయ స్థానం పొందారు.ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఎంపీసీ విభాగంలో కె. ఉమాదేవి (946) ప్రథమ స్థానం, కె. ఉమ్మే హఫ్సా (935) ద్వితీయ స్థానం సాధించగా, బైపీసీ విభాగంలో ఎం. కావ్య (900) ప్రథమ స్థానం, కె. అమృత (897) ద్వితీయ స్థానం పొందారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఇరు కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు, దాతలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజేతలను అభినందించారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను మరింత ఉన్నత లక్ష్యాల వైపు ప్రోత్సహించేందుకు పూర్వ విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శప్రాయమని కళాశాల వర్గాలు పేర్కొన్నాయి.

## ఆరోగ్యకరమైన కుటుంబమే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది

**• ప్రపంచ జనాభా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం**




**తొండూరు మన జనప్రగతి జూలై 13:**-ప్రపంచ జనాభా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ గవాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది,గ్రామ ప్రజలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ గవాస్కర్ రెడ్డి మాట్లాడుతూ "గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన విరామం పాటిద్దాం" అనే సందేశాన్ని ప్రజలకు వివరించారు. ఒక బిడ్డకు మరో బిడ్డకు మధ్య కనీసం మూడు సంవత్సరాల విరామం ఉండేలా దంపతులు కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులైన మాలా-ఎన్ నోటిమాత్రలు, కాపర్-టీ, నిరోధ్ వంటి గర్భనిరోధక సాధనాలను ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో, వైద్యుల సలహాలతో వినియోగించాలని సూచించారు.జననాల మధ్య సరైన విరామం పాటించడం ద్వారా తల్లి, శిశు ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు తల్లి, శిశు మరణాలను తగ్గించవచ్చని తెలిపారు.ఆరోగ్యకరమైన కుటుంబాల ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.జూలై 11 నుంచి 18 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో అర్హులైన దంపతులకు జననాల మధ్య విరామం అవసరంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భూసార పరీక్షల ఫలితాల విశ్లేషణపై విద్యార్థులకు అవగాహన

**• పంటల మార్పిడి,సేంద్రియ ఎరువులతో నేల సారాన్ని కాపాడుకోవాలి**


**• మండల వ్యవసాయ అధికారి కె.రాజు**




**తొండూరు మన జనప్రగతి జూలై 13:-** భూమిలోని సహజ గుణాలను పరిరక్షించేందుకు పంటల మార్పిడి విధానాన్ని పాటిస్తూ, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచితే అధిక దిగుబడులు సాధించవచ్చని తొండూరు మండల వ్యవసాయ అధికారి కే.రాజు తెలిపారు.తొండూరులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం 9వ తరగతి విద్యార్థులకు భూసార పరీక్షల ఫలితాల విశ్లేషణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి కె.స్వాతి మట్టి నమూనాల సేకరణ విధానం, వాటి ఉపయోగాలు, మట్టి పరీక్షలు నిర్వహించే పద్ధతులు, భూసార పరీక్ష కార్డుల ప్రాముఖ్యతపై విద్యార్థులకు వివరించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి భూసార పరీక్షలను క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే.రాజు,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒకే వార్డెన్‌కు మూడు హాస్టళ్లా..?

**- పేద విద్యార్థుల సంక్షేమంపై నిర్లక్ష్యమంటూ విమర్శలు**



**పోరుమామిళ్ల మన జనప్రగతి జూలై 13:**-కలసపాడు ఎస్సీ బాలుర హాస్టల్,పోరుమామిళ్ల ఎస్సీ బాలుర హాస్టల్, పోరుమామిళ్లలోని బీసీ బాలుర హాస్టల్‌ల నిర్వహణ బాధ్యతలను ఒకే వార్డెన్‌కు అప్పగించడం పట్ల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వందలాది మంది విద్యార్థులు ఉన్న మూడు వసతి గృహాలను ఒకే అధికారి పర్యవేక్షించడం వల్ల విద్యార్థుల సంక్షేమం, క్రమశిక్షణ, విద్యా పురోగతి, నాణ్యమైన భోజనం వంటి అంశాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.ఒక్క హాస్టల్‌కే పూర్తి స్థాయిలో పర్యవేక్షణ అవసరమైన పరిస్థితుల్లో మూడు హాస్టళ్ల బాధ్యతలను ఒకే వార్డెన్‌కు అప్పగించడం సాంఘిక సంక్షేమ శాఖ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారుల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా ఈ బాధ్యతలు అప్పగించారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.సదరు వార్డెన్‌పై గతంలోనూ పలు ఆరోపణలు వచ్చాయని, హాస్టళ్లలో మెనూ సక్రమంగా అమలు కావడం లేదని, విద్యార్థుల హాజరు నమోదులో అవకతవకలు జరుగుతున్నాయని, రికార్డుల్లో విద్యార్థుల సంఖ్యను ఎక్కువగా చూపిస్తూ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారనే విమర్శలు ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. అలాగే వార్డెన్ తరచూ హాస్టళ్లలో అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఫిర్యాదులు కూడా ఉన్నాయని చెబుతున్నారు.అదే సమయంలో హాస్టళ్ల నిర్వహణతో పాటు వ్యక్తిగత వ్యాపారాలపైనా వార్డెన్ ఎక్కువ దృష్టి సారిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఈ అంశాలపై మీడియాలో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.మూడు హాస్టళ్లను ఒకే వార్డెన్ ఆధీనంలో నిర్వహిస్తున్న అంశంపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను వెలికితీసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## అంగరంగ వైభవంగా వీరభద్ర స్వామి పల్లకి వచ్చువం



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జన ప్రగతి జోన్ 13:** అన్నమయ్య జిల్లా రాయచోటి టౌన్ యందు వెలసిన శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం నందు భద్రకాళి సమేత వీరభద్ర స్వామి పండగ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ప్రతి సోమవారం పల్లకి సేవ పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నందున స్థానిక భక్తులు కర్ణాటక రాష్ట్రం నుండి విచ్చేసిన భక్తులు ఈ పూజా కార్యక్రమం నందు పాల్గొన్నారు వారికి దేవస్థానం అర్చక స్వాములు అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారని దేవస్థానం చైర్మన్ తిరుమల మనోజ్ కుమార్ మరియు దేవస్థాన కార్యనిర్వాహన అధికారి శ్రీ డివి రమణారెడ్డి తెలియజేశారు.

## మంగంపేటలో బూతులు సర్ ఎనుమ రేషన్ ఫామ్స్ పరిశీలన

**- చేపట్టిన బిజెపి నాయకులు ప్రశాంత్ రెడ్డి**




**ఓబులవారిపల్లి మన జనప్రగతి జూలై 13:-** ఓబులవారిపల్లి మండలం మంగంపేట పంచాయతీలో నిర్వహిస్తున్న బూత్ లెవెల్ కార్యక్రమంలో సర్ ఏమ్యూనరేషన్ ఫామ్స్ ను తిరుపతి జిల్లా బీజే వైయం జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి బూత్ లెవెల్ 153. 154,1 55 బూతులు సంబంధించి బి ఎల్ వో ల తో సమావేశమై ఫామ్స్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన అధికారులుదేశించి మాట్లాడుతూ..ప్రతిభూతుల లోను మృతి చెందిన వారి ఓట్లు కువైట్ కి వెళ్ళిన వారు ఓట్లు అందుబాటులో లేని ఓట్లను పరిశీలించి వాటిని రద్దు చేసే విధంగా డబుల్ ఇంట్రీ లేకుండా చూడాలని అంతేకాకుండా ఎక్కడ తప్పుతరకులు లేకుండా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండే విధంగా ఏ ఒక్కరి ఓటు దుర్వినియోగం కాకుండా చూడాలని ఆయనఅధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ లు మరియు కూటమి నాయకులు అధికారులు పాల్గొన్నారు

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నాం

**- మంత్రులు సవిత, బాలవీరాంజనేయ స్వామి**



**కొండేపి/ఒంగోలు మన జనప్రగతి జూలై 13:-** కూటమి ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రులు సవిత, డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. సింగరాయకొండలో రూ.65 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించిన అనంతరం టంగుటూరు ఎంజేపీ గురుకుల బాలికల పాఠశాల శాశ్వత భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు.మంత్రి సవిత మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రూ.45 కోట్లతో టంగుటూరు ఎంజేపీ గురుకుల పాఠశాలకు శాశ్వత భవనం నిర్మించనున్నట్లు, త్వరలో కొత్త పెన్షన్లు, అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో హాస్టళ్లకు బదులుగా గురుకులాల ఏర్పాటుపై దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు.మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందన్నారు. ఎస్సీ విద్యార్థుల కోసం మూడు ఎక్స్‌లెన్స్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.అనంతరం మంత్రులు టంగుటూరు గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వసతులను పరిశీలించారు. విద్యార్థులకు స్పోర్ట్స్ ట్రాక్‌సూట్లు, షూస్ పంపిణీ చేశారు. ముందుగా సింగరాయకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


## నేడు పుట్టగొడుగుల పెంపకంపై ఉపాధి శిక్షణ తరగతులు

● రైతు సేవా సంస్థ అడ్మినిస్ట్రేటర్ మాధవి రెడ్డి



**రామాపురం మన జనప్రగతి జూలై 13:**-నేడు పుట్టగొడుగుల పెంపకం పై ఉపాధి శిక్షణ తరగతులు ఆర్ఈఎస్ టి ఐ కెనరా బ్యాంక్ సుధాకర్ రెడ్డి ప్రోగ్రాం మేనేజర్ సహకారంతో,మండల కేంద్రమైన రామాపురం శివ ఎఫ్పి ఓ ఆఫీస్ నందు నిర్వహించనున్నట్లు రైతు సేవా సంస్థ అడ్మినిస్ట్రేటర్ మాధవి రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమమ్ములో పేరు నమోదు చేయదలచిన వారు రామాపురం లోని ఆఫీస్ వద్దకు వచ్చి సంప్రదించాలని ఆమె కోరారు.శిక్షణకు రాదలచిన వారికి మధ్యాహ్న భోజనం మరియు టీ విరామం సౌకర్యం కల్పించడం జరుగుననీ ట్రైనింగ్ లెర్నిశీగ్ కిట్ మరియు యూనిఫామ్ ఇవ్వబడుననీ తెలియజేశారు.శిక్షణ కు క్రమం తప్పకుండా హాజరు అయిన వారికి మాత్రమే ఢిల్లీ గుర్తింపు కలిగిన దృవపత్రం ఇవ్వబడుననీ, తదుపరి పుట్టగొడుగుల పెంపకంపై ఆసక్తి ఉన్నవారికి మండల పరిధి బ్యాంక్ నందు, నిబంధనలకు లోపడి లోన్ మంజూరు చేయబడుననీ, ఆసక్తిగల వారు వచ్చేటప్పుడు 4హాఫ్ ఫోటోలు ఆధార్, రేషన్ కార్డ్, ఉంటే ఏదైనా చదువుకు సంబంధించిన సర్టిఫికెట్ సర్టిఫికెట్స్ కాపీలను తీసుకొని రావాల్సిందిగా వారు కోరారు.ఇతర సమాచారం కొరకు అయినా రైతు సేవ సంస్థ అడ్మినిస్ట్రేటర్ మాధవి రెడ్డి కోఆర్డినేటర్ రమణ సంప్రదించగలరు అని తెలియజేశారు

## ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్‌ను కలిసిన పంచాయతీరాజ్ డిఈ అజయ్ కుమార్



**ఓబులవారిపల్లి మన జనప్రగతి జూలై 13:**-రైల్వే కోడూరు పంచాయతీరాజ్ డిఇ అజయ్ కుమార్,ఎమ్మెల్యే ఆర్వ శ్రీధర్ ను మర్యాదపూర్వకంగా కలి శారు నూతనంగా పంచాయతీరాజ్ డిఈగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కలవలేదని అందువల్ల కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి కూటమి నాయకులు సి గమాల మల్లికార్జున్ రెడ్డి ని కలిసి శాలువాతో సన్మానించి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ కార్యక్రమంలో పలువురు కోటమి నాయకులు పాల్గొన్నారు

## కోట్ల ఖనిజం కరిగిపోతోంది..అధికారులు నిద్రలోనా..?

టిఫిన్ బెరైటీస్ కంపెనీ పరిధిలో
అక్రమ తవ్వకాల ఆరోపణలు
18 నెలల క్రితం ఫిర్యాదు..ఇప్పుడు
విచారణపై అసంతృప్తి
ప్రభుత్వ ఖనిజ సంపదను
కాపాడాలని వేల్పుల రాము విజ్ఞప్తి





**వేముల మన జనప్రగతి జూలై 13:**-వేముల మండలంలో బెరైటీస్ (ముగ్గురాయి) అక్రమ తవ్వకాలు, నిల్వ ఉన్న ఖనిజాన్ని అనుమతులు లేకుండా తరలిస్తున్నారన్న ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. టిఫిన్ బెరైటీస్ కంపెనీ పరిధిలో కోట్ల రూపాయల విలువైన ఖనిజ సంపద అక్రమంగా తరలిపోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వైఎస్సార్‌సీపీ నాయకుడు లింగాల రామలింగారెడ్డి (వేల్పుల రాము) ఆరోపించారు.సోమవారం వేముల పోలీస్ స్టేషన్ ఎదుట మీడియాతో మాట్లాడిన ఆయన, కంపెనీ పరిధిలో గత రెండేళ్లుగా బెరైటీస్ అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయని, నిల్వ ఉన్న ఖనిజాన్ని కూడా రహస్యంగా తరలిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వానికి చెందాల్సిన ఖనిజ సంపదను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.తాను గత పదేళ్లుగా టిఫిన్ బెరైటీస్ కంపెనీకి ఏజెంట్‌గా పనిచేస్తున్నానని, జాతీయ కంపెనీ న్యాయ ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్టీ) ఆదేశాల మేరకు కంపెనీ ఆస్తుల సంరక్షణ కోసం టేక్‌కేర్‌గా నియమితుడినని వేల్పుల రాము తెలిపారు. కంపెనీ పరిధిలో వేల టన్నుల బెరైటీస్ నిల్వలు ఉన్నాయని, వాటి రక్షణ కోసం పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు.కంపెనీ ఆస్తులకు నష్టం జరుగుతోందని వేముల ఎస్ఐ, స్టేషన్ హౌస్ ఆఫీసర్,ఏడీఎంజీ మైనింగ్ శాఖ అధికారులతో పాటు సంబంధిత శాఖలకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసి ఆధారాలు సమర్పించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.2025 జనవరి 13వ తేదీ రాత్రి కంపెనీలో నిల్వ ఉన్న వేల టన్నుల బెరైటీస్‌ను తరలించారని, దాని విలువ కోట్ల రూపాయల్లో ఉంటుందని తెలిపారు. ఈ వ్యవహారం కోర్టు పరిధిలో ఉండటంతో పాటు కంపెనీ ఆస్తులు ఎన్‌సీఎల్టీ ఆధీనంలో ఉన్నప్పటికీ అక్రమాలు కొనసాగడం దురదృష్టకరమన్నారు.ఈ ఘటనపై అప్పట్లోనే పోలీసులకు ఫిర్యాదు చేశానని, కేసు నమోదు చేసినప్పటికీ ఏడాదిన్నర తర్వాత విచారణ ప్రారంభించడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రస్తుతం విచారణ చేపడుతున్న సీఐ శంకర్‌రెడ్డికి సంబంధిత పత్రాలు, ఆధారాలు అందజేశామని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంత మేర బెరైటీస్ తరలించారో, ఎవరి ప్రమేయం ఉందో, ఏ ప్రాంతాలకు తరలించారో పూర్తి వివరాలను విచారణ అధికారికి అందించినట్లు వెల్లడించారు.పోలీస్ స్టేషన్‌కు కేవలం ఒక కిలోమీటరు దూరంలో ఉన్న మైనింగ్ ప్రాంతం నుంచి కోట్ల విలువైన ఖనిజం తరలిపోతున్నా మైనింగ్ శాఖ, ఇతర అధికారులు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందని వేల్పుల రాము అన్నారు.ఫిర్యాదులు చేసినప్పటికీ కింది స్థాయి అధికారుల నుంచి ఏడీఎంజీ స్థాయి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడానికి గల కారణాలపై కూడా సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ, మైనింగ్ శాఖలు పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహించి అక్రమాలకు పాల్పడిన వారితో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని లింగాల రామలింగారెడ్డి కోరారు. ప్రభుత్వ ఖనిజ సంపదను కాపాడేందుకు నిజాలు వెలుగులోకి తేవాలని విజ్ఞప్తి చేశారు.

## రైతుల భూములు..హామీల అమలు ఏది..?

● పెండ్లూరు సోలార్ ప్లాంట్ వ్యవహారంపై వైకాపా ఆగ్రహం ● దాడి ఘటనపై నిష్పక్షపాత విచారణ జరపాలి ● నాగేళ్ల సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ● రైతుల పక్షాన పోరాటం చేస్తామని స్పష్టం.



**వేముల మన జనప్రగతి జూలై 13:**- సోలార్ ప్లాంట్ ప్రతినిధులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ, దాడికి పాల్పడిన వారిపై పోలీసులు తక్షణమే కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి, మండల జెడ్పీటీసీ బయపు రెడ్డి,ఎంపీపీ భర్త చల్లా నారాయణ లు డిమాండ్ చేశారు.భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.సోమవారం పులివెందుల పట్టణంలోని స్థానిక మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో నాగేళ్ల సాంబశివరెడ్డి మాట్లాడుతూ...వేముల మండలం పెండ్లూరు గ్రామంలో కేఆర్ఎస్కేఆర్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రైతుల నుంచి 98 ఎకరాల భూములు కొనుగోలు చేసి సోలార్ ప్లాంట్ నిర్మాణం చేపట్టిందన్నారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం, అర్హత ఆధారంగా ఉద్యోగాలు కల్పిస్తామని కంపెనీ యాజమాన్యం హామీ ఇచ్చిందని తెలిపారు.అయితే కొందరు టీడీపీ నాయకుల అనుచరులు కమీషన్లు ఇవ్వాలని, తాము సూచించిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలని కంపెనీ ప్రతినిధులపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. దీనికి కంపెనీ ప్రతినిధులు అంగీకరించకపోవడంతో శనివారం పెండ్లూరు సమీపంలో కృష్ణ, సంజీవ్ అనే ప్రతినిధులపై దాడి చేసి గాయపరిచారని, వారి కారును ధ్వంసం చేశారని ఆరోపించారు.దాడి ఘటనపై పోలీసులు వెంటనే కేసు నమోదు చేయాల్సి ఉండగా, ఆలస్యం చేయడం సరికాదని నాగేళ్ల సాంబశివరెడ్డి పేర్కొన్నారు. బాధితులకు న్యాయం చేయాలని, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. రైతులకు అన్యాయం జరిగితే వైకాపా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# మత్స్యకారుల కన్నీళ్లపై రాజకీయాలు మానుకో జగన్

### నష్టపరిహారం ఇవ్వలేని జగన్‌కు పరామర్శ చేసే అర్హత లేదు: మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి మన జనప్రగతి జులై 13:**-అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు మత్స్యకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి, ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలకు అందాల్సిన పరిహారాలను సైతం పెండింగ్‌లో పెట్టిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, నేడు విశాఖకు వచ్చి పరామర్శ పేరుతో రాజకీయాలు చేయడం ప్రజలను మోసం చేసే ప్రయత్నమేనని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకారుల కన్నీళ్లు కనిపించని జగన్‌కు, ఇప్పుడు మాత్రం అకస్మాత్తుగా సానుభూతి గుర్తుకు వచ్చిందా అని మంత్రి ప్రశ్నించారు. ఆనాడు నష్టపరిహారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగిన బాధిత కుటుంబాలను పట్టించుకోని వారు, ఈరోజు పరామర్శ పేరుతో వస్తే ఆ కుటుంబాలు ఎలా నమ్ముతాయని నిలదీశారు.ఐదేళ్లపాటు అవకాశం ఉన్నప్పటికీ మత్స్యకారుల సమస్యలను పరిష్కరించకుండా, సంక్షేమ పథకాలకు సకాలంలో నిధులు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వం, ఇప్పుడు వారి కన్నీళ్లపై రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మంత్రి అన్నారు. నష్టపరిహారాలను పెండింగ్‌లో ఉంచిన వారు ఇప్పుడు బాధితులను పరామర్శిస్తే అది నిజమైన మానవత్వమా, లేక రాజకీయ ప్రదర్శనా అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చిందని మంత్రి వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న 63 ఎక్స్‌గ్రేషియా క్లెయిమ్‌లకు సంబంధించిన రూ.3.15 కోట్లను 2024 జూలై 8న విడుదల చేశామని, అలాగే రూ.9.90 కోట్ల డీజిల్ (ఆయిల్) సబ్సిడీ బకాయిలను 2024 జూన్‌లోనే విడుదల చేసి మత్స్యకారులకు అందించామని తెలిపారు. విద్యుత్ సబ్సిడీ విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం జోన్‌నాన్ జోన్ పేరుతో వేలాది మంది మత్స్యకారులను అన్యాయానికి గురి చేసిందన్నారు. 2018-19లో 52,946 మందికి విద్యుత్ సబ్సిడీ అందగా, వైసీపీ పాలనలో 2023-24 నాటికి అది 47,091 కలెక్షన్లకు పడిపోయిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జోన్‌నాన్ జోన్ అనే వివక్షను పూర్తిగా తొలగించి 54,033 కలెక్షన్లు పునరుద్ధరించడంతో పాటు, 2026లో మరో 12,500 కొత్త కలెక్షన్లు మంజూరు చేసి ప్రస్తుతం మొత్తం 62,181 సబ్సిడీ విద్యుత్ కనెక్షన్లు కల్పించామని, ఇందుకోసం ప్రభుత్వం రూ.1,150 కోట్ల మేర సబ్సిడీ భారం భరిస్తోందని చెప్పారు. వేట నిషేధిత కాలంలో మత్స్యకారులకు అందించే భృతిని కూడా కూటమి ప్రభుత్వం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచిందని తెలిపారు. 2023-24లో 1,16,613 కుటుంబాలకు ప్రయోజనం అందగా, 2026-27లో 1,28,388 మత్స్యకార కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.20 వేల చొప్పున భృతి అందించామని వెల్లడించారు.వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఉదాహరణగా పరిహారాల చెల్లింపుల గణాంకాలను మంత్రి ప్రస్తావించారు. 2022-23లో 74 మరణాలు నమోదైనా కేవలం 31 అర్హులైన క్లెయిమ్‌లకే రూ.3.10 కోట్లు విడుదల చేశారని, 2023-24లో 45 మరణాలు నమోదైనా కేవలం నాలుగు క్లెయిమ్‌లను మాత్రమే పరిష్కరించి రూ.40 లక్షలు చెల్లించారని తెలిపారు. అప్పుడు న్యాయం చేయని గొడ్డలి పార్టీ అధ్యక్షుడు... ఇప్పుడు అండగా ఉంటానంటే ఆ మాటలకు ఎంత విలువ ఉంటుంది? ఓదార్పు కంటే ముందు బాధితులకు న్యాయం చేసిన చరిత్ర చూపించాలి. అదే ప్రజలు అడిగే మొదటి ప్రశ్న అని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకారుల కోసం చేయాల్సిన పని చేయని జగన్, కూటమి ప్రభుత్వం పెండింగ్ బకాయిలు విడుదల చేసి, సంక్షేమ పథకాలను పునరుద్ధరించి, బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన తర్వాత విశాఖకు వచ్చి మొసలి కన్నీళ్లు కార్చడం నిజమైన సానుభూతి కాదని, అది కేవలం రాజకీయ నాటకమేనని మత్స్యకారులే ప్రశ్నిస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మత్స్యకారుల విశ్వాసం మాటలతో కాదు... చేతలతోనే సంపాదించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174